

-సీపీఐ జాతీయ కౌన్సిల్ సమావేశంలో సీఎం రేవంత్రెడ్డి
-కాలుష్యకారక వాహనాలు అవుటర్ రింగ్ రోడ్డు వెలుపల
-సోలార్ పవర్ ఉత్పత్తికి మహిళలకు తోడ్పాటు
-ప్రపంచ నగరాలకు పోటీగా హైదరాబాదును నిలబెడతాం

## కాలుష్యరహిత సిటీగా
# హైదరాబాదును తీర్చిదిద్దుతాం

2వ పేజీలో...

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి జనవరి 10: హైదరాబాద్, ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని, చంద్రమండలానికి వెళ్తున్నాం.. కానీ భూమిపైన ఎలా ఉండాలో మాత్రం తెలుసుకోలేకపోతున్నామని అన్నారు. సీపీఐ జాతీయ కౌన్సిల్ సమావేశం శుక్రవారం హైదరాబాద్లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ ప్రతినిధులతో ముఖ్య మంత్రి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. కాలుష్యకారక వాహనా లను అవుటర్ రింగ్ రోడ్డు అవతలికి తరలిస్తున్నామన్నారు. తెలంగా ణలో స్వయం సహాయక సంఘాల్లో 67 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని, ప్రభుత్వ కార్యాలయాల్లో స్వయం సహాయక మహిళా సంఘాలతో క్యాంటీన్లు ఏర్పాటు చేయించామన్నారు. మహిళా సంఘాలతో సోలార్ పవర్ స్టేషన్లు ఏర్పాటు చేయిస్తున్నామన్నారు. వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తి చేసేలా మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నామని, హైటెక్ సిటీ పక్కనే మహిళా సంఘాల ఉత్పత్తులను విక్రయించుకునేందుకు మూడున్నర ఎకరాల స్థలంలో స్టాల్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మొటిక్ ఛార్జీలను పెంచామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.



## కేటీఆర్ ఏమైనా
# ఫ్రీడం ఫైటరా..

2వ పేజీలో...

- ఆ రెండు పార్టీలు.. పొలిటికల్ డ్రామాలు
- కేబినెట్ ఆమోదం లేకుండా కోట్లు మళ్లించిన కేటీఆర్
- చర్యలు తీసుకునే ధైర్యం లేని సీఎం
- అడ్డగోలుగా తిడుతున్నా.. చలనం లేని రేవంత్
- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్



## భూసేకరణ సమస్యతోనే రైల్వే లైన్ పనుల్లో
# జాప్యం..

2వ పేజీలో...

- కొరవడిన రాష్ట్ర ప్రభుత్వ సహకారం
- 2027 నాటికి కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వే లైన్ పూర్తి
- మార్చి నాటికి ఆధునాతనంగా కరీంనగర్ రైల్వే స్టేషన్
- రూ.60 కోట్లతో కొత్తపల్లి స్టేషన్ ఆధునికీకరణ పనులు
- మూడు నెలల్లో ఉప్పల్ ఆర్వోబీ
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్ యదార్థవాది ప్రతినిధి, జనవరి 10: తెలంగాణలో చేపట్టిన రైల్వే లైన్ పనుల్లో జాప్యం కావడానికి భూసేకరణ సమస్యే కారణమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ రైల్వే స్టేషన్ తో పాటు కొత్తపల్లి రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆశించిన స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం సహకరించడం లేదన్నారు. కేంద్రం ఎప్పటికప్పుడు నిధులు మంజూరు చేస్తున్నా భూసేకరణ సమస్య పరిష్కారం కాకపోవడంతో చాలా చోట్ల రైల్వే లైన్, ఆర్వోబీల నిర్మాణ పనుల్లో జాప్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

**2027 నాటికి కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వే లైన్ పనుల పూర్తి..:** కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వే నిర్మాణ పనులను 2027నాటికి పూర్తవుతాయని బండి సంజయ్ అన్నారు. వచ్చే మార్చి నాటికి కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు పూర్తవుతాయని, రూ.60కోట్లతో చేపట్టిన కొత్తపల్లి రైల్వే స్టేషన్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. జమ్మికుంట-ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణం కూడా అనేక కారణాలవల్ల జాప్యం జరిగిందని చెప్పారు. రానున్న మూడు నెలల్లో ఉప్పల్ ఆర్వోబీ పనులను పూర్తి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారన్నారు.



## ఇండియా బ్లాక్
# శాశ్వతం

2వ పేజీలో...

## ఎన్నికల్లో పోటీ కోసం కాదు
## ఫరూక్ అబ్దుల్లా

శ్రీనగర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 10 : ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' బ్లాక్ శాశ్వతమని జమ్ముకశ్మీర్ మాజీ సీఎం, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా అన్నారు. ఈ కూటమి కేవలం ఎన్నికల్లో పోటీ చేయడం కోసమే కాదని తెలిపారు. దేశాన్ని బలోపేతం చేయడం, ద్వేషాన్ని తొలగించడం కోసమని చెప్పారు. 'ఇండియా' బ్లాక్లో భాగమైన ఆప్, కాంగ్రెస్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పరస్పరం తలపడుతున్నాయి. ఈ కూటమికి చెందిన టీఎంసీ, శివసేన (యూబీటీ) వంటి పార్టీలు ఆప్కు మద్దతు ప్రకటించాయి. ఈ నేపథ్యంలో 'ఇండియా' కూటమి ఐక్యత, మనుగడపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కేవలం లోక్సభ ఎన్నికల కోసమే అయితే ఈ కూటమిని ముగించవచ్చని ఫరూక్ అబ్దుల్లా కుమారుడు, జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా గురువారం సూచించారు.



2వ పేజీలో...

## మానుకోటలో
# గులాబీకి దిక్కెవరు

వరంగల్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 10: పదేళ్లు చెలాయించిన నేతలు ఓడిపోయిన తర్వాత ఇప్పుడు పార్టీ ఆఫీసు గుమ్మం కూడా తొక్కడం లేదంట. దాంతో అక్కడ బీఆర్ ఎస్ ఆఫీసు కూడా మూతపడిందంట. కారు పార్టీకి అంత దారుణమైన పరిస్థితి ఎక్కడ దాపురించింది?నియోజకవర్గ బాస్లు ఎమ్మెల్యేలే.. వారు చెప్పిందే ఫైనల్.. వారు సై అంటే సై, నై అంటే నై.. ఇలా గత బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ ఫుల్ పవర్స్ ఇచ్చాడు. ఇంకేముంది వారి ఆగడాలు నియోజకవర్గంలో మితిమీరి పోయాయి. సొంత పార్టీ నేతలను సైతం పట్టించుకోలేదు. ఇలా మాజీ ఎమ్మెల్యేలు అందినకాడికి దోచుకున్నారు. ఈ క్రమంలో మహబూబాబాద్ నియోజకవర్గంలో సైతం అప్పటి ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అవినీతి కి అడ్డు అదుపు లేకుండా పోయింది.





-బ(ట్టా)రి తెగిస్తున్నా అధికార పార్టీ నేతల అనుచరులు.!
-ఉమ్మడి జిల్లా మంత్రుల ఆశీస్సులతో యథేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా.!
-కందకాలు తవ్విన వాటిని పూడ్చి.. తగ్గేదెలా.. అంటూ సవాల్ విసురుతున్న అక్రమార్కులు
-అర్ధరాత్రి జోరుగా ట్రాక్టర్లతో రహస్య ప్రాంతాలకు తరలింపు.
-మామూళ్ల మత్తులో సంబంధిత అధికారులు
-తూ..తూ.. మంత్రంగా చర్యలు తీసుకున్న మైనింగ్
-అధికార దర్పణంతో గతంలో ఎన్నడూ చూడని దందాను కొనసాగిస్తున్నారని విమర్శలు

## ప్రజాపాలనా..?
# దోపిడి పాలనా..?

భద్రాద్రి జిల్లా యదార్థవాది ప్రతినిధి, జనవరి 10: పినపాక నియోజకవర్గంలో ప్రజాపాలన అదిస్తున్నామని ప్రగల్భాలు పలుకుతున్న ఎమ్మెల్యే కి బూర్గంపాడు మండలంలో అధికార పార్టీ నేతల అనుచరులు బ(ట్టా)రితెగించి చేస్తున్న అక్రమ ఇసుక రవాణా కన్పించడం లేదా అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. బూర్గంపాడు మండలంలోని కిన్నెరసాని వాగు సరిహద్దు ప్రాంతాలైన సోంపల్లి, బుడ్డగూడెం, పినపాక పట్టినగర్, ఉప్పుసాక,...

ప్రాంతాలకు తరలించి లక్షలు గడిస్తున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కిన్నెరసాని లో దొంగలు పడ్డారని ప్రజాక్రాంతి దినపత్రికలో కథనం ప్రచురించిన విషయం తెలిసిందే. ఈ కథనంకు మండలంలో ప్రకంపనలు సృష్టించడంతో అక్రమార్కులకు వణుకు పుట్టింది. జిల్లా కలెక్టర్ కూడా స్పందించి రెవెన్యూ, పోలీస్, మైనింగ్ అధికారులతో కలిసి సోంపల్లి, బుడ్డగూడెం, పినపాక పట్టినగర్ కిన్నెరసాని వాగు వెంబడి కందకాలు తవ్వించారు. తవ్విన కందకాలు పూడ్చి అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. అదే రోజు ఉమ్మడి జిల్లా మంత్రులతో సన్నిహితంగా ఉన్న ఫోటోలు సోషల్ మీడియాలో ప్రచారం చేయడంతో వారి ఆశీస్సులు మెండుగా ఉన్నాయనే నేపంతో అధికారులు నామమాత్రంగా చర్యలు చేపట్టారు. అధికార దర్పణంతో కాంగ్రెస్ పార్టీ నేతలు బ(ట్టా)రితెగించి అధికారులు తవ్వించిన కందకాలు రాత్రికిరాత్రే పూడ్చి యధావిధిగా యథేచ్ఛగా కిన్నెరసాని వాగులో భారీ యంత్రం జేసిబితో ఇసుకను ట్రాక్టర్లలో లోడింగ్ చేసి మైదాన ప్రాంతంలో డంపింగ్ చేసి అక్కడి నుండి టిప్పర్లలో లోడ్ చేసి రవాణా చేస్తున్నారు.

**ఏనాడు ఇంతా మాఫియా జరగలే.! :** ఎన్ని ప్రభుత్వాలు మారిన, నియోజకవర్గ ఎమ్మెల్యేలు మారిన బూర్గంపాడు మండలంలో ఏనాడు ఇట్లాంటి ఇసుక దందా.. అక్రమంగా రవాణా జరగలేదని ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీల నేతలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. నాణేనికి రెండు వైపులా కోణాలు ఉన్నట్లు ఒక్కపక్క ప్రజా పాలన అందిస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే ప్రగల్భాలు చేసి ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా చేయాలని స్థానికులు కోరుతున్నారు.

**మీడియా, రెవెన్యూ సిబ్బంది, అధికార పార్టీ నేతల దందా :** ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రధాన భూమిక పోషించే మీడియా, ప్రభుత్వ అధికారులు, అధికార పార్టీ (ఇసుక మాఫియా) నేతలతో చేతులు కలిపి ఇసుక అక్రమ రవాణాకు తగ్గేదెలా అంటూ యథేచ్ఛగా చెలరేగిపోతున్నారు. దోపిడీ దారులపై న్యాయ పోరాటం చేయాల్సిన మూల స్తంభాలు అవినీతి, అక్రమాలకు, దోపిడీలకు పాల్పడడితే న్యాయ దేవత సిగ్గుపడాల్సిన పరిస్థితి నెలకొందని మేధావివర్గం ముక్కున వేలేసుకుంటున్నారు. బూర్గంపాడు మండలంలో అధికార పార్టీ నేతలు అధికారులపై కర్రపెత్తనం చేలాయిస్తూ అక్రమ ఇసుక రవాణా చేస్తూ రాజ్యమేలితుంటే స్థానిక ప్రజానీకం, ప్రతిపక్ష పార్టీల నేతలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ప్రభుత్వంపై విమర్శలతో దుమ్మెత్తి పోస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులతో ఫోటోలో పోజులిచ్చి మండలంలో అక్రమాలకు తెరలేపుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మంత్రుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని అందరిని భయబ్రాంతులకు గురిచేస్తూ అధికారులను గుప్పిట్లో పెట్టుకొని అక్రమ దోపిడీలకు పాల్పడుతూ మంత్రుల పరువుతీస్తున్నారని కొందరూ బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ఉమ్మడి జిల్లా మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే, జిల్లా అధికారులు చొరవ తీసుకుని చెట్టుపేరు చెప్పి అక్రమంగా కాయలు అమ్ముకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజానీకం, ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీల నేతలు కోరుతున్నారు.

కోట్ల లాభం వచ్చినట్లు డ్రామాలాడుతు న్నారన్నారు. రూ.700 కోట్ల లాభం ఎట్లా వచ్చిందో లెక్క చెప్పాలని, లాభం వచ్చినసొమ్ము యాడఉందో ప్రజల ముందుంచాలని అన్నారు.

**అడ్డగోలుగా తిడుతున్నా.. చలనం లేని రేవంత్:** ఒక సీఎంను లొట్టపీసు సీఎం, చిట్టినాయుడు, సన్నాసి అంటూ తిడుతున్నా

స్కామ్‌లు తెరపైకి వచ్చినప్పుడల్లా కేసీఆర్ ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పెద్దలకు కప్పం కట్టి వస్తున్నారని బండి ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటేనని, ఈ రెండు పార్టీల రాజకీయ డ్రామాలను ఎండగడతామన్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ నేతల అవినీతిని, కేసీఆర్ అవినీతిని ప్రజల్లోకి తీసుకెళ్లే విషయంలో బీజేపీ రాజీలేని పోరాటం చేస్తోందన్నారు.

# రియల్ఎస్టేట్ రంగం అభివృద్ధికి కృషి

## రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ



విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 10: రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. శుక్రవారం విజయవాడలో క్రెడాయ్ ప్రాపర్టీ షోను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు గద్దె రామమోహన్, బోడే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, గత ఐదేళ్లలో రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం తీవ్రంగా దెబ్బతిందని అన్నారు. భవన నిర్మాణాలు, లే అవుట్లు అనుమతులను సులభతరం చేస్తూ జీవోలు జారీ చేశామని చెప్పారు. దేశంలోని 10 రాష్ట్రాల్లో అధ్యయనం చేసి సరళమైన నిబంధనలు రూపొందించామని తెలిపారు. లే అవుట్‌లలో రోడ్లను 12 మీటర్ల నుంచి 9 మీటర్లకు తగ్గించామన్నారు. 15 మీటర్లలోపు భవనాలు నిర్మాణాలకు ఎలాంటి అనుమతి లేకుండా లైసెన్సెడ్ సర్వేయర్‌కు బాధ్యతలు అప్పగిస్తున్నామని తెలిపారు. రియల్ ఎస్టేట్ అభివృద్ధి చెందితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. భవన నిర్మాణాల కోసం ఆఫీసుల చుట్టూ తిరిగే పని లేకుండా సింగిల్ విండో విధానం అమల్లోకి తెస్తున్నామని, ప్రాపర్టీ షోలో నిర్వహణ ద్వారా కొనుగోలుదారులకు అవగాహన వస్తుందన్నారు. ప్రతి ఏటా రెండు సార్లు రియల్ ఎస్టేట్ అసోసియేషన్‌ల ప్రతినిధులతో సమావేశం అవుతానని, ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. కాగా భవన నిర్మాణాలు, లేఅవుట్ల అనుమతులకు సంబంధించి నిబంధనలను సులభతరం చేస్తూ ఏపీ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ బిల్డింగ్ రూల్స్ -2017, ఏపీ ల్యాండ్ డెవలప్మెంట్ రూల్స్ - 2017లో సవరణలు చేస్తూ వేర్వేరుగా ప్రభుత్వం జీవోలు జారీ చేసింది. ఇందుకు సంబంధించి మంత్రి నారాయణ కీలక ప్రకటన చేశారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా భవన, లే అవుట్ల అనుమతుల్లో మార్పులు తీసుకువచ్చామని అన్నారు. ఏపీలో రియల్ ఎస్టేట్ రంగం పెరిగేలా కీలక సంస్కరణలతో ఉత్తర్వులు జారీ చేశామని మంత్రి నారాయణ తెలిపారు. సంక్రాంతి కానుకగా బిల్డర్లు, డెవలపర్లు, ప్రజలకు అనుకూలంగా ఉండేలా నిబంధనల్లో మార్పులు చేస్తూ జీవోలు జారీ చేశామని అన్నారు. లే అవుట్లలో రోడ్లకు గతంలో ఉన్న12 మీటర్లకు బదులు 9 మీటర్లకు కుదిస్తూ సవరణ చేశామని చెప్పారు. 500 చ.మీ. పైబడిన స్థలాలు, నిర్మాణాల్లో సెల్లారుకు అనుమతి ఇస్తూ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. టీడీఆర్ బాండ్ల జారీ కమిటీలో రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్‌లు తొలగిస్తూ జీవో జారీ చేశామని తెలిపారు. రాష్ట్ర, జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న స్థలాలు డెవలప్ చేసేందుకు 12 మీ.సర్వీస్ రోడ్డు ఏర్పాటు నిబంధన తొలగించినట్లు చెప్పారు. బహుళ అంతస్తుల భవనాల సెట్ బ్యాక్ నిబంధనల్లో మార్పులు చేశామన్నారు. వీటితో పాటు మరిన్ని నిబంధనలు సులభం చేస్తూ ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. రియల్ ఎస్టేట్ అసోసియేషన్‌ల ప్రతినిధులతో చర్చించి తుది నిబంధనలు జారీ చేసినట్లు వివరించారు. తాజా ఉత్తర్వులతో రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం వేగం పుంజుకోనుందని మంత్రి నారాయణ ప్రకటించారు.

# కాలుష్యరహిత సిటీగా హైదరాబాదును తీర్చిదిద్దుతాం

**మొదటిపేజీ తరువాయి...**

రాష్ట్రంలో మహిళాభివృద్ధి ధ్యేయంగా అడుగులు వేస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గ్రామీణ మహిళల సాధికారత కోసం ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. తెలంగాణలో ఆటో మొబైల్ రంగంపై ప్రత్యేక దృష్టి సారించామని, మచిలీపట్నం పోర్టును అనుసంధానం చేస్తు రోడ్లు రైలు మార్గాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. రీజనల్ రింగ్ రైల్వే లైన్ మంజూరు చేయాలని ప్రధాని మోదీని కోరామని చెప్పారు. చైనా తరహాలో క్లస్టర్లు ఏర్పాటు చేస్తామని, అవుటర్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్డు మధ్య రేడియల్ రోడ్లు నిర్మిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో ప్రతి యేడాది లక్షా పదివేల మంది ఇంజనీరింగ్ విద్యార్థులు ఉత్తీర్ణత సాధిస్తున్నారన్నారు. ఎక్కువ మంది విద్యార్థుల్లో స్కిల్ ఉండటం లేదని, టాటా గ్రూప్ తో కలిసి 2400 కోట్లతో రాష్ట్రంలోని ఐటీఐలను ఐటీసీలుగా మారుస్తున్నామన్నారు. నైపుణ్యాల పెంపు కోసం ప్రత్యేకంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని, ఐఎస్ బీ తరహాలో స్కిల్ యూనివర్సిటీ కోసం ఆనంద్ మహీంద్రా చైర్మన్ గా బోర్డు ఏర్పాటు చేశామని తెలిపారు. స్కిల్ యూనివర్సిటీ కార్పస్ ఫండ్ కోసం సీఐఐ ప్రతినిధులు మద్దతు ఇవ్వాలని, స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ హబ్ కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. సీఐఐ ప్రతినిధులు ఎప్పుడైనా వచ్చి తనను కలవచ్చు.. తమ ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కాగా హైదరాబాద్లో ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీని నిర్మించాలని నిర్ణయించుకున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి తెలిపారు. ప్రపంచంలో హైదరాబాద్ను చైనాకు ప్లస్ సిటీగా మార్చే వ్యూహంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. న్యూయార్క్, లండన్, టోక్యో, సియోల్, దుబాయ్ వంటి నగరాలతో ఫ్యూచర్ సిటీ పోటీ పడుతుందని వివరించారు. భారతదేశంలోనే గొప్ప నగరాన్ని నిర్మించాలని అనుకుంటున్నాం.. ఇందులో సేవారంగం మాత్రమే ఉంటుందని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలకు రిజిస్ట్రేషన్, రోడ్డు పన్నును తొలగించామని ప్రకటించారు. ఫ్యూచర్ సిటీ కాలుష్య రహిత నెట్ జీరో సిటీగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. 3,200 ఈవీ బస్సులను ఆర్టీసీలోకి తీసుకువస్తున్నామని అన్నారు. భారతదేశంలోనే ఎలక్ట్రిక్ వాహనాలు అత్యంత వేగంగా తెలంగాణలో అమ్ముడవుతున్నాయని ముఖ్యమంత్రి వివరించారు.

# రెండు రోజుల్లో రూ.71 వేల కోట్ల లాభం

ముంబై, యదార్థవాది ప్రతినిధి, జనవరి 10: దేశంలోని అతిపెద్ద కంపెనీ రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు మరోసారి ఊపందుకున్నాయి. గత రెండు రోజుల్లో కంపెనీ షేర్లు 4 శాతానికి పైగా ఎగిశాయి. కంపెనీకి చెందిన 36 లక్షల మంది వాటాదారులు భారీ లాభాలను ఆర్జించారు. రెండు రోజుల్లో కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.71 వేల కోట్లు పెరిగింది. ఆ తర్వాత దేశంలోనే అతిపెద్ద కంపెనీ మార్కెట్ క్యాప్ మరోసారి రూ.17 లక్షల కోట్లు దాటింది. గతేడాది కంపెనీ షేర్లు ఇన్వెస్టర్లకు ప్రతికూల రాబడులను అందించాయి. ఇన్వెస్టర్లకు కంపెనీ షేర్లు నష్టాలను కలిగించడం కొన్నాళ్ల తర్వాత కనిపించింది. స్టాక్ మార్కెట్‌లో కంపెనీ గణాంకాలు ఎలా కనిపిస్తున్నాయో చూద్దాం.ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు వరుసగా రెండో రోజు కూడా పెరిగాయి. అది కూడా ట్రేడింగ్ రోజులో సెన్సెక్స్, నిఫ్టీలు పూర్తి ఒత్తిడిలో ఉన్నప్పుడు కూడా రిలయెన్స్ షేర్లు లాభాలను చూశాయి. స్టాక్ మార్కెట్ ముగిసిన తర్వాత రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు 1.70 శాతం లాభంతో రూ.1,262 వద్ద ముగిశాయి. ట్రేడింగ్ సెషన్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు కూడా రూ.1,270.70 వద్ద గరిష్ట స్థాయికి చేరాయి. అయితే, కంపెనీ షేర్లు ఒక రోజు ముందు రూ.1,240.90 వద్ద ముగియగా, బుధవారం రూ.1,251.20 వద్ద పెరుగుదలతో ప్రారంభమయ్యాయి. ముగింపు ధరను బట్టి లెక్కిస్తే, రెండు రోజుల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లలో 3.59 శాతం పెరుగుదల కనిపించింది. బుధవారం గరిష్ఠ స్థాయి నుంచి లెక్కిస్తే, రెండు రోజుల్లో కంపెనీ షేర్లు 4.30 శాతం వరకు పెరిగాయి. సోమవారం కంపెనీ షేర్లు రూ.1,218.20 వద్ద ముగియగా, బుధవారం కంపెనీ షేర్లు రూ.1,270.70కి చేరాయి. ఈ కాలంలో కంపెనీ షేర్లలో రూ.52.5 పెరుగుదల కనిపించింది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రాబోయే రోజుల్లో కంపెనీ షేర్లు మరింత పెరిగే అవకాశం ఉంది. కంపెనీ షేరు మాత్రం 52 వారాల గరిష్ఠ స్థాయి కంటే 21.56 శాతం దిగువన ట్రేడవుతోంది. అంటే కంపెనీ షేర్లు ఇప్పటికీ రికార్డు స్థాయి కంటే రూ.346.95 దిగువన ట్రేడవుతున్నాయి. జూలై 8న కంపెనీ షేర్లు 52 వారాల గరిష్ఠ స్థాయి రూ.1,608.95కి చేరాయి. కాగా డిసెంబర్ 20న కంపెనీ షేర్లు 52 వారాల కనిష్ట స్థాయి రూ.1,202.10కి చేరాయి. కొన్నాళ్ల తర్వాత, గతేడాది కంపెనీ షేర్లు ఇన్వెస్టర్లకు ప్రతికూల రాబడులను అందించాయి. రెండు రోజుల్లో కంపెనీ మార్కెట్ క్యాప్ భారీగా లాభపడింది. డేటా ప్రకారం, సోమవారం కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.16,48,448.55 కోట్లు. రెండు రోజుల్లో రూ.17,19,490.70 కోట్లకు పెరిగింది. అంటే రెండు రోజుల్లో ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ క్యాప్ రూ.71,042.15 కోట్లు పెరిగింది. అయితే, 52 వారాల గరిష్ట సమయంలో కంపెనీ మార్కెట్ క్యాప్ రికార్డు స్థాయి రూ.21,77,205.13 కోట్లకు చేరుకుంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.4,57,714.43 కోట్లుగా ఉంది.

## ఆరోపణలు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదాద్రి,యదార్థవాది ప్రతినిధి, జనవరి 10: తనపై మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత చేసిన ఆరోపణలు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సవాల్ చేశారు. నిరూపించకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటావా.? అని ప్రతి సవాల్ విసిరారు. యాదాద్రి జిల్లాలో బీర్ల అయిలయ్య పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో బీర్ల అయిలయ్య మాట్లాడుతూ... గొంగిడి సునీత మతి స్థిమితం కోల్పోయి ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. బీర్ల అయిలయ్య బదులు నీళ్ల అయిలయ్య అని ఆలేరు ప్రజలు తన పేరు మార్చారని అన్నారు. కొలనుపాక ల్యాండ్ ఇష్యూతో తనకు సంబంధం లేదని అన్నారు. తన బినామీలు ఎవరో నిరూపించాలని సవాల్ విసిరారు. 150 డాక్యుమెంట్లలో తన అనుచరుల పేర్లలో ఒక్కటి ఉన్నా రాజీనామా చేస్తానని అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ తప్పు చేసిందు కాబట్టే ప్రశ్నించానని అన్నారు. బీసీ ఎమ్మెల్యేను కాబట్టే ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. దమ్ముంటే పది రోజుల్లో నిరూపించాలి....బహిరంగ చర్చకు రావాలని అన్నారు. ఎర్రగడ్డకు వెళ్లి చూపించుకో.. రెఫర్ చేస్తానని బీర్ల అయిలయ్య విమర్శించారు.

# ఇండియా బ్లాక్ శాశ్వతం

**మొదటిపేజీ తరువాయి...**

కాగా, ఈ పరిణామాల నేపథ్యంలో 'ఇండియా' కూటమి భవిష్యత్తు గురించి మీడియా అడిగిన ప్రశ్నకు ఫరూక్ అబ్దుల్లా సమాధానమిచ్చారు. ఈ కూటమి కేవలం ఎన్నికల్లో పోటీ చేయడం కోసం కాదని తెలిపారు. దేశాన్ని బలోపేతం చేయడం, ద్వేషాన్ని తొలగించడం కోసమని చెప్పారు. 'ఈ కూటమి శాశ్వతం. ఇది ప్రతి రోజు, ప్రతి క్షణానికి సంబంధించినది' అని అన్నారు. అయితే ఒమర్ అబ్దుల్లా నేతృత్వంలోని ప్రభుత్వం కేంద్రంతో పోరాటం చేయదని తెలిపారు. జమ్ముకశ్మీర్ సమస్యలను పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తుందని స్పష్టం చేశారు.

## భూసేకరణ సమస్యతోనే రైల్వే లైన్ పనుల్లో జాప్యం..

**మొదటిపేజీ తరువాయి...**

అమృత్ భారత్ పథకం కింద: అమృత్ భారత్ పథకంలో భాగంగా తెలంగాణలో 40 స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామని, ఆ జాబితాలో కరీంనగర్ రైల్వే స్టేషన్ ఎంపికైందని మంత్రి సంజయ్ అన్నారు. సేతు బంధన్ స్కీం కింద రూ.154 కోట్లతో చేపట్టిన కరీంనగర్ ఆర్వోబీ పనులను పరిశీలించాలని, పూర్తిగా కేంద్ర నిధులతోనే ఆర్వోబీని నిర్మిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం సహకరించకపోవడం వల్ల నిర్మాణం ఆలస్యమైందని అన్నారు. ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి మెదక్ జిల్లాల ప్రజల చిరకాల స్వప్నమైన కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వే లేన్ నిర్మాణ పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించామన్నారు.

# మానుకోటలో గులాబీకి దిక్కెవరు

పార్టీ ని పక్కన పెట్టి తన సొంతవారి కోసం చేయాల్సిదంతా చేసుకున్నారు. ముందు నుంచి గులాబీ జెండా పట్టిన వారికి మొండి చేయి చూపించారు.తహశీల్దార్ మొదలుకొని కలెక్టర్ వరకు, ఎస్సై నుండి ఎస్పీ వరకు బెదిరింపులు పాల్పడినట్లు శంకర్‌నాయక్‌పై ఆరోపణలు ఉన్నాయి. ఆయన చెప్పిన పని చేయకుంటే గులాబీ బాస్ కేసీఆర్ కి చెప్పి ట్రాన్స్‌ఫర్ చేయించి, ఎక్కడా కూడా పోస్టింగ్ లేకుండా చేయిస్తానని వార్నింగ్ ఇచ్చే వారంట. ఓ ప్రభుత్వ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రీతిమీనా తో దురుసుగా వ్యవహరించారు. దాంతో ఆమె జిల్లా ఎస్పీ కి, ఎయా సంఘానికి ఫిర్యాదు చేశారు. దాన్ని దృష్టిలో పెట్టుకొని శంకర్ నాయక్ ఏకంగా జిల్లా కలెక్టర్ ను బదిలీ చేయించారు. అప్పట్లో ఆమెకు ప్రాధాన్యత లేని పోస్టింగ్ ఇచ్చారు. అలా శంకర్ నాయక్ చెలరేగి పోవడానికి కేసీఆర్, కేటీఆర్‌ల అండదండటే కారణమంటారు.అదలా ఉంటే బీఆర్ఎస్ అధికారం కోల్పోయాక మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మకాం మార్చారు. తన సొంత గ్రామం అయిన పాలకుర్తి నియోజకవర్గంలోని ఊకల్ గ్రామం కు పరిమితం అయ్యారు. దాంతో మహబూబాబాద్ బీఆర్ఎస్ శ్రేణులు బాగోగులు ఎవరికి చెప్పుకోవాలి అని తలలు పట్టికున్నాయి. నియోజకవర్గంలో ఉన్న ఇంటికి తాళం వేసి ఉండడంతో నిరాశ తో వెనుతిరిగుతున్నారు. ఇక జిల్లా పార్టీ అధ్యక్షురాలు గా ఉన్న మాజీ ఎంపీ కవిత కూడా హైదరాబాద్ లో ఉంటున్నారు. ఈమె సైతం కేటిఆర్ కు బినామీ ఉంటూ అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎంపీగా ఉన్నప్పుడు పార్టీ శ్రేణులను పట్టించుకోలేదని ఆరోపణలు ఉన్నాయి.కవిత ఇంటికి కూడా తాళం వేసి ఉంటుంది. ఎప్పుడో ఓ సారి అలా వచ్చి ఇలా వెళ్లిపోతున్నారంట. ఇక ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ , జిల్లా నుండి స్త్రీ ,శిశు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గా ప్రాతినిధ్యం వహించారు. ఈమె కూడా వ్యక్తిగతంగా వందల కోట్ల ఆస్తులు కూడా బెట్టారని జిల్లాలో టాక్. ఒక్క గిరిజనుడిని కూడా ఎదగనివ్వలేదన్న విమర్శలున్నాయి. ఆమె కూడా జిల్లా లో అందుబాటులో ఉండటం లేదు. ఆమె ఇంటికి కూడా తాళమే స్వాగతం పలుకుతుంది. ఇక జిల్లా కేంద్రంలో లో మిగిలింది ఎమ్మెల్సీ తక్కళ్ల పల్లి రవీందర్ రావు.. ఈయన రూటే సెపరేటు. పార్టీ క్యాడర్ కానీ, పార్టీ పనులు కానీ పట్టించుకోరు. నిత్యం కేసీఆర్ భజన చేయడమే ఆయన పని. ఆయన కేవలం తన వర్గం కోసమే పనిచేస్తారంట.అప్పుడు అధికారం లో ఉన్నప్పుడు పార్టీ తో రాజభోగాలు అనుభవించి, వ్యక్తి గతంగా ఎంతో లాభపడి ప్రస్తుతం ఎవరూ నియోజకవర్గంలో అందుబాటులో లేకపోవడంతో క్యాడర్ మొత్తం గుర్రు గా ఉన్నారు. జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే శంకర్

**మొదటిపేజీ తరువాయి...**

నాయక్ , మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ కవిత వేర్వేరు గా క్యాంపు కార్యాలయాలను పోటాపోటీగా ఏర్పాటు చేసుకున్నారు. ఇక అప్పటి బీఆర్ ఎస్ ప్రభుత్వం జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని నిర్మించింది. ఇప్పుడు అవన్ని మూతపడ్డాయి. అధికారం పోయాక జనాలు మాకు ఎందుకు అనుకున్నారో ఏమో అటు జనానికి, ఇటు కేడర్‌కి ఎవరూ అందుబాటులో లేకుండా పోయారు.మొత్తానికి మానుకోటలో బీఆర్ఎస్ నేతల క్యాంపు కార్యాలయాలకు , బీఆర్ఎస్ కార్యాలయానికి తాళం పడటం చర్చనీయాంశంగా మారింది. అందుబాటులో ఉంటే పార్టీ క్యాడర్ కు బాధలు,కష్టలలో పాలు పంచుకోవాల్సి వస్తుందని, ఆర్థిక భారం మీద పడుతుందని కూడా జిల్లా కార్యాలయంతో పాటు అందరి క్యాంపు కార్యాలయం కు తాళం వేసుకున్నట్లు ప్రజల్లో టాక్ వినిపిస్తుంది. గత ఏడాది మొత్తం లో కేవలం 5 సార్లు మాత్రమే పార్టీ కార్యాలయం తాళం తీశారని, తీసినప్పుడల్లా గంట సమయం కు మించి ఉంచలేదని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. దీన్ని బట్టి చూస్తే బీఆర్ ఎస్ శ్రేణుల్లో వారి పట్ల , పార్టీ పట్ల ఎంత వ్యతిరేకత ఉందో అర్థం అవుతుంది.

వంటి వ్యాధులు ప్రబలి, జలుబు, దగ్గు, ఇతర శ్వాసకోశ వ్యాధులతో జనం బాధపడటం సహజం. రోగనిరోధక శక్తి తక్కువగా ఉండే పిల్లలూ, పెద్దలూ త్వరితగతిన ఇలాంటి వ్యాధులకు లోనవుతూ ఉంటారు. కోవిడ్ వ్యాప్తి చెందిన తొలినాళ్లలో అవగాహన లేమివల్ల ప్రజలను అప్రమత్తం చేయడంలోనూ, సరైన నిరోధక చర్యలు చేపట్టడంలోనూ జరిగిన జాప్యం లక్షలాదిమంది ప్రాణాలను బలిగొనడానికి కారణమైంది. మరో వైరస్ వ్యాప్తి చెందుతోందని తెలిస్తే, ఆందోళన చెందడం సహజం. అయితే, గత ఏడాదితో పోలిస్తే తమ దేశంలో హెచ్ఎంపివి కేసులు తగ్గాయంటూ చైనా గణాంకాలతోసహా పేర్కొంటూ ఉండగా, ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం ఇప్పటి వరకూ హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించకపోవడాన్ని బట్టి హెచ్ఎంపివి అంత ప్రమాదకరమైన వైరస్ కాదని తెలుస్తోంది. ఈ సూక్ష్మక్రిముల బారిన పడినవారు కోవిడ్ లాగానే శ్వాసకోశ వ్యాధులకు లోనవుతారని తేలినా, ఇప్పటివరకూ దీనికి వ్యాక్సీన్ కనిపెట్టకపోవడం వైద్య ఆరోగ్య శాఖ ఉదాసీన వైఖరికి ఉదాహరణ.కరోనా మహమ్మారి విలయతాండవం సృష్టించి ఐదేళ్లు గడిచినా, ఇప్పటికీ ఆ పేరు వింటే చాలు వెన్నులోంచి వణుకు పుడుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఈ మహమ్మారి వైరస్ లక్షలాది మందిని కబళించింది. దీని బారినపడి బతికి బట్టకట్టినవారు ఉన్నా, దాని ప్రభావంతో ఇప్పటికీ పడరాని పాట్లు పడుతున్నారన్నది తోసిపుచ్చలేని నిజం. మళ్లీ అలాంటి వైరస్ ఒకటి వెలుగు చూసిందనీ, మానవాళిని తుదముట్టించేందుకు ముంచుకువస్తోందని తెలిస్తే ఎలా ఉంటుంది? ఇప్పుడా పరిస్థితి ప్రజానీకానికి కంటి మీద నిద్ర లేకుండా చేస్తోంది. కరోనా వైరస్‌కు పుట్టినిల్లయిన చైనాలోనే హెచ్ఎంపివి అనే కొత్తరకం వైరస్ పుట్టి, విస్తృతంగా వ్యాప్తి చెందుతోందని, దీని బారినపడిన జనం వేల సంఖ్యలో ఆస్పత్రులలో చేరుతున్నారని సామాజిక మాధ్యమాల్లో వెల్లువలా పోస్టవుతున్న వీడియోలను చూసి జనం బెంబేలెత్తిపోతున్నారు.తాజాగా బెంగళూరులోను, అహ్మదాబాద్‌లోను వెలుగుచూసిందన్న వార్తలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. బెంగళూరులోని ఒక ఆస్పత్రిలో ఎనిమిది నెలలు, మూడు నెలలు వయసున్న ఇద్దరు పసికందులకు వైద్య పరీక్షలు నిర్వహించగా, హెచ్ఎంపివి జాడలు బయటపడ్డాయని ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ సంస్థ వెల్లడించింది. ఇండియాలోనే కాకుండా, అనేక దేశాల్లో జనావళి ఈ వైరస్ గురించి చర్చించుకోవడం, ఆందోళన చెందడం కొన్ని రోజులుగా జరుగుతోంది. ఇటీవల చైనాలోనూ, తాజాగా బెంగళూరు, అహ్మదాబాద్ నగరాల్లోనూ వెలుగు చూసిందని చెబుతున్న హ్యూమన్ మెటానిమో వైరస్ (హెచ్ఎంపివి) కోవిడ్ లా ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చినదేమీ కాదు. దీని జాడలు 2001లోనే నెదర్లాండ్స్‌లో బయటపడ్డాయి. 2018లో ప్రపంచవ్యాప్తంగా ఆస్పత్రిపాలైన చిన్నారుల్లో మూడు నుంచి పది శాతం మంది హెచ్ఎంపివి బారిన పడినట్లు ఒక అధ్యయనంలో తేలింది. దీనిని బట్టి ఈ వైరస్ ప్రపంచానికి పాతదేనని స్పష్టమవుతోంది.చైనాలో హెచ్ఎంపివి కేసులు పెరుగుతున్నట్లుగా వస్తున్న వార్తలపై తక్షణమే స్పందించి, ప్రపంచ ఆరోగ్య సంస్థను వివరాలకోసం అడగడం భారత ప్రభుత్వం అప్రమత్తతను తెలియజేస్తోంది. దీనికి తోడు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ రంగంలోకి దిగి, జాయింట్ మానిటరింగ్ గ్రూప్ సమావేశం నిర్వహించి, హెచ్ఎంపివి వ్యాప్తి, నివారణపై తీసుకోవలసిన చర్యల గురించి చర్చించింది. దేశవ్యాప్తంగా ఆరోగ్యశాఖాధికారులు వలు ప్రాంతాల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వహిస్తున్నారు. బెంగళూరులో హెచ్ఎంపివి వైరస్ సోకిన ఇద్దరు పసికందుల్లో ఒకరు ఇప్పటికే ఆస్పత్రినుంచి డిశ్చార్జ్ కాగా, మరొకరిలో వ్యాధి తగ్గుముఖం పట్టిందన్న విషయం గమనార్హం. పైగా ఈ ఇద్దరికీ విదేశాల నుంచి వచ్చినవారివల్ల ఈ వైరస్ సోకలేదన్న ఆరోగ్య శాఖ ప్రకటనను బట్టి, కోవిడ్ మాదిరిగా హెచ్ఎంపివి ఇప్పటికిప్పుడు చైనా నుంచి దిగుమతైన వైరస్ కాదన్న సంగతి స్పష్టమవుతోంది.వ్యాధులవ్యాప్తి అంతగా లేనప్పటికీ గత కోవిడ్ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని హెచ్ఎంపివి వ్యాప్తిని అరికట్టేందుకు చైనా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకుంటోందని అక్కడి అధికార మీడియా వెల్లడించడం ఊరట కలిగించే విషయం. ఏదిఏమైనా, హెచ్ఎంపివి వైరస్ జాడలు మన దేశంలోనూ బయటపడిన నేపథ్యంలో మరింత వ్యాప్తి చెందకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం అవసరం. వ్యాధి నిర్ధారణ కేంద్రాలను ఏర్పాటు చేసి, హెచ్ఎంపివి జాడ కనిపెట్టి, ఈ మహమ్మారిని మొగ్గలోనే తుంచేందుకు ప్రభుత్వాలు నడుం బిగించాలి. ప్రజలు తమ వంతు బాధ్యతగా స్వీయ రక్షణ చర్యలు చేపట్టడం అత్యంత ఆవశ్యకం.

పెద్దపల్లి యదార్థవాది ప్రతినిధి, జనవరి 10: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతగా మున్సిపల్ 8వ వార్డు కౌన్సిలర్ బొంకూరి భాగ్యలక్ష్మి సురేందర్ సన్నీ అన్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్ పులిపాక రాజు పర్యవేక్షణలో శుక్రవారం నారాయణస్వామి నగర్ లో స్వచ్ఛ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ మురుగు తొలగించి, బ్లీచింగ్ పౌడర్ చల్లారు. వార్డులో పారిశుధ్యం, క్లోరినేషన్ పనులు చేపట్టారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో అసన్ పల్లి ఎల్లమ్మ, తొగరి తార, కుర్ర లక్ష్మి, రేవల్ల శ్రీనివాస్, అల్క జవాన్ కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవో కృష్ణవేణి ని మర్యాద పూర్వకంగా కలిసిన టి యు డబ్ల్యూ జే హెచ్ -143 అర్బన్ కమిటీ జర్నలిస్ట్ సంఘం నేతలు



మహబూబాబాద్,యదార్థవాది ప్రతినిధి, జనవరి 10: ఇటీవల నూతనంగా నియమితులైన టి యు డబ్ల్యూ జే హెచ్ -143 అర్బన్ కమిటీ నాయకులు శుక్రవారం మహబూబాబాద్ ఆర్డీవో కృష్ణవేణి ని మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ అర్బన్ కమిటీనాయకులకుశుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు హనుమాండ్ల రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి కరుణాకర్, ఉపాధ్యక్షులు రాసూరి లక్ష్మణ్, అమ్మటివెంకన్న, కోశాధికారితప్పెట్ల రాజు,సహాయ కార్యదర్శు లు గుంటిశ్రీధర్, బండి రాజ్ కుమార్,జర్నలిస్ట్‌పురుషోత్తం పాల్గొన్నారు.

## శ్రీ ఆది వరహా స్వామి క్షేత్రంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు..!

**భారీగా ఎత్తున హాజరైన భక్తులు**



కమాన్ పూర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 10: కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరహస్వామి క్షేత్రంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం నుండే భారీ ఎత్తున భక్తులు హాజరై పూజలు నిర్వహించారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఆదివరాహస్వామి కళ్యాణ మండపంలో పాలకదలిలో శ్రీమన్నారాయణుడు శేష చలం పై సేద తీరుతుండగా.. స్వామి వారిని భక్తి శ్రద్దలతో పురోహితులు వేద మంత్రోత్సరాణాల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారిని ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా స్వామి వారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకుని, అనంతరం స్వయంబు ఆదివరాహస్వామి ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. కాగా ఈ వేడుకల్లో జిల్లా అటవీశాఖ అధికారి శివయ్య, స్థానిక తహసిల్దార్ వాసంతి, పెద్దపల్లి జిల్లా మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, ఎంపీడీవో జీ లలిత, తహసిల్దార్ బండి ప్రకాష్, తోపాటు భారీ ఎత్తున భక్తులు హాజరయ్యారు. ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి అభిషేకం చేశారు. భక్తులకు ప్రసాదాలు వితరణ చేశారు.

నేత్ర వైద్య శిబిరం కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వగ్రామంలో సమాజ హిత కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం !ఎండపల్లి తాసిల్దార్ రవికాంత్ అన్నారు .శుక్రవారం లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం గుల్లకోట గ్రామంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎండపల్లి తాసిల్దార్ రమాకాంత్ మాట్లాడుతూ తాను పుట్టిన గ్రామంలో ఎవరు

105 మంది హాజరు కాగా 30 ఒక మందిని పంపించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ సదాశివ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చోడవరపు లింగమూర్తి ఉత్తమ ఉపాధ్యాయ రాజిరెడ్డి సానా జయాకర్ సానా మారుతి సింహాచలం జగన్ ముదిగంటి రమణారెడ్డి మహిపాల్ రెడ్డి భూసారపు రమేష్ కలువల గంగాధర్ టెక్నీషియన్ ప్రభాకర్ గ్రామస్తులు పాల్గొని సానా కుటుంబాన్ని కొనియాడారు

## వైభవంగా వైకుంఠ ఏకాదశి

**భక్తిశ్రద్ధలతో ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న భక్తులు**
**బస్టాండ్ కాలనీలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో**
**భక్తులకు వెంకటేశ్వర వ్రతకల్పం పుస్తకం ఉచిత పంపిణీ**



గోదావరిఖని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 10: వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని గోదావరిఖనిలోని కోదండ రామాలయంలోనూ, బస్టాండ్ కాలనీలోని వెంకటేశ్వర దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు ఉదయం నుండి ఉత్తర ద్వారా దర్శనం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. మమ్మల్ని చల్లంగా చూడాలని మా కోరికలు నెరవేరాలని భగవంతుని వేడుకున్నారు. అలాగే రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాగూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గోదావరిఖని కోదండ రామాలయం ఆలయాన్ని సందర్శించారు. వైకుంఠ ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వంశీ కృష్ణ మాట్లాడుతూ, ముక్కోటి ఏకాదశి పర్వదినం భక్తుల కోసం ఎంతో ప్రత్యేకమైనది. ఈ పవిత్ర రోజున కోదండ రామాలయం వారిని దర్శించుకోవడం ఎంతో పుణ్యప్రదమైనది. ప్రజల సంక్షేమం, శాంతి, సుఖసంతోషాలు కలగాలని స్వామివారిని ప్రార్థించాను అని తెలిపారు. ఆలయ పరిసరాలను పర్యటించిన ఎమ్మెల్యే గారు, ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కోసం తన వంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని వైకుంఠ ద్వార దర్శన భాగ్యాన్ని పొందారు. బస్టాండ్ కాలనీలోని వెంకటేశ్వర దేవాలయంలో కమిటీ సభ్యు లు భక్తులకు తీర్థ ప్రసాదములు అందించారు అలాగే వెంకటేశ్వర వ్రతకల్పం పుస్తకాలను కమిటీ సభ్యులు భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు.

## గీత కార్మికులకు న్యాయం జరిగేలా చూస్తా...!

**రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



కమాన్ పూర్ యదార్థవాది ప్రతినిధి, జనవరి 10: పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం పాలకుర్తి మండలం రానాపూర్ కన్నాల గీత కార్మికులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా చూస్తా అని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. పాలకుర్తి మండలం రానాపూర్, కన్నాల, గ్రామాల గీత కార్మికులు శుక్రవారం హైదరాబాదులో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కలిసి బాధకాలను తెలియజేసుకున్నారు. ఎన్టిపిసి సంస్థ వారు రానాపూర్ కన్నాల శివారులోని ఈత వనాన్ని సోలార్ ఏర్పాటు చేసేందుకు తొలగించడం జరుగుతుందని దీంతో గీత కార్మికులు తీవ్ర నష్టం కలుగుతోందని మంత్రి శ్రీధర్ బాబుకు గీత కార్మికులు తెలియజేశారు. దీంతో తమ కుటుంబాలు రోడ్డున పడే దుస్థితి నెలకొందని ఈత చెట్లను తొలగించకుండా చూడాలని మంత్రిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ తొలగించిన ఈత చెట్లకు నష్టపరిహారం చెల్లించేలా చూస్తానని ఈత చెట్లు తొలగించకుండా జిల్లా కలెక్టర్కు తెలియజేయడం జరుగుతుందని అన్నారు. గీత కార్మికులకు నష్టం వాటిల్లకుండా చూసే బాధ్యత ఎన్ టి పి సి పై ఉందని మంత్రి అన్నారు. ఈత చెట్లు తొలగిస్తే గీత కార్మికులకు ఏదైనా ఉపాధి ఎన్ టి పి సి వారు చూపించాలని మంత్రి అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు జాగిరి అంజి గౌడు రానాపూర్ మాజీ సర్పంచ్ బాలసాని కుమార్ గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామగుండం సర్దార్ సర్వాయి పాపన్న రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షుడు కోల నరస గౌడ్స సర్వాయి పాపన్న మోపు దెబ్బ విలేజ్ ప్రెసిడెంట్ శ్రీనువాస్ కమ్మ గోని చౌదరి గౌడ్ బొంగోని మల్లయ్య గౌడ్ శంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షుడు ఏం పేరు కోటా శ్రీనివాస్ గౌడ్ కాదా సి తిరుపతి రానాపూర్ ఉపసర్పంచ్ మండల అధ్యక్షుడు టోడేటి సదానందం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్

**రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నల్మాస్ ప్రభాకర్**
**-వినియోగదారులకు ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు చేపడతాం**




మంథని యదార్థవాది ప్రతినిధి, జనవరి 10: నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా మంథని పట్టణానికి చెందిన నల్మాస్ ప్రభాకర్ నియామకం అయ్యారు. గురువారం హైదరాబాదులోని రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్ రావు నల్మాస్ ప్రభాకర్ కు నియామక పత్రం అందజేశారు. ఇంతకుముందు కూడా ప్రభాకర్ నేషనల్ ఫెడరేషన్ హ్యూమన్ రైట్స్ కమిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, ఓసి జెఎసి జిల్లా అధ్యక్షుడిగా, ప్రస్తుతం వైశ్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నల్మాస్ ప్రభాకర్ మాట్లాడుతూ మన ప్రాంతంలో వినియోగదారులు వ్యాపార వాణిజ్య దారుల దగ్గర వినియోగదారులు కొన్ని సంవత్సరాల నుండి వివిధ రకాలుగా నష్టపోతున్నా గాని సంబంధిత శాఖల అధికారులు తనిఖీలు చేయకపోవడం వలన కొనుగోలుదారులు నష్టపోతున్నారని ఈ క్రమంలో వినియోగదారులకు ఎలాంటి నష్టం జరగకుండా ఎప్పటికప్పుడు మా సంస్థ తరపునసంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి వినియోగదారుల పక్షాన న్యాయం జరగడానికి పోరాడుతామని ఆయన తెలియజేశారు. నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నల్మాస్ ప్రభాకర్ నియామకం కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రత్యేక రైళ్లను నడుపుతున్న దక్షిణ మధ్య రైల్వే

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 10 : దక్షిణ మధ్య రైల్వే క్రమం తప్పకుండా ముఖ్యమైన సందర్భాలలో లేదా సెలవులు/పండుగ సీజన్లలో రైలు ప్రయాణీకుల డిమాండ్లను తీర్చడానికి, అందుబాటులో ఉన్న వనరులను సమకూర్చడానికి ప్రత్యేక రైళ్లను నడుపుతుంది. జనవరి నెలలో, పండుగ సీజన్ను దృష్టిలో ఉంచుకుని దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లాలని రైలు ప్రయాణికుల నుండి డిమాండ్ ఉంది. ముఖ్యంగా, దక్షిణ మధ్య రైల్వే అధికార పరిధిలో సంక్రాంతి పండుగ మరియు సెలవుల దృష్ట్యా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ప్రయాణానికి డిమాండ్ ఎక్కువగా ఉంటుందని, దక్షిణ మధ్య రైల్వే రైలు వినియోగదారుల ప్రయాణ అవసరాలను తీర్చడానికి వివిధ గమ్యస్థానాల మధ్య జనవరి నెలలో సంక్రాంతి ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. ఇప్పటివరకు జోన్ సంక్రాంతి సీజన్‌లో 188 ప్రత్యేక రైళ్లను ప్రకటించింది, మరో 178 ప్రత్యేక రైళ్లు జోన్ గుండా వెళుతున్నాయి. దీనితో మొత్తం 366 ప్రత్యేక రైళ్ల సర్వీసులు ఉన్నాయి. ఈ రైళ్లలో ఎక్కువ భాగం రద్దీగా ఉండే సెలవు దినాలలో నడపబడుతున్నాయి మరియు ఈ రైళ్లు రెండు తెలుగు రాష్ట్రాల మధ్య మాత్రమే కాకుండా ఇతర ప్రసిద్ధ గమ్యస్థానాలకు కూడా నడపబడతాయి. ఈ రైలు సర్వీసులలో రిజర్వ్డ్ కోచ్లు మరియు అన్‌రిజర్వ్డ్ కోచ్ల మిశ్రమ కూర్పుతో అన్ని విభాగాల ప్రయాణికులకు సేవలను అందిస్తాయి. చర్లపల్లి నూతన రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవాన్ని పరిగణనలోకి తీసుకుని, ఈ స్టేషన్ నుండి నర్సాపూర్ , కాకినాడ, శ్రీకాకుళం మొదలైన స్టేషన్ ల వైపు 59 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నారు. ఇందులో 16 జనసాధరణ రైళ్లు చర్లపల్లి నుండి విశాఖపట్నం మరియు తిరిగి చర్లపల్లి వరకు సాధారణ కోచ్లతో ప్రత్యేకంగా నడపబడుతున్నాయి. అందుబాటు ధరలు మరియు సౌకర్యవంతమైన ప్రయాణం కారణంగా మధ్యతరగతి మరియు పేద వర్గాలకు చెందిన చాలా మంది ప్రజలు సాధారణ తరగతి కోచ్లలో ప్రయాణించడానికి ఇష్టపడతారు.



ఏర్పాటుచేసి ప్రతి భక్తున్ని ఏడు ద్వారాలు నుండి ప్రవేశించి ఉత్తర ద్వారం నుండి స్వామివారి దర్శనం చేసుకునేలా ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తి వేణుగోపాలచార్యులు, ఆలయ అధికారులు ఏర్పాటు చేయడం భక్తులకు ఎంతో తృప్తినిచ్చింది. ఈ సందర్భంగా వేణుగోపాలచార్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దాతల సహకారంతో వైకుంఠ ఏకాదశి ఏడు ద్వారాలతో స్వామివారి దర్శనం చేసుకుంటున్నట్లు చెప్పారు. ఉదయం నుండే భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకుంటున్నారని చెప్పారు. దేవాలయ ప్రాంగణంలో



భక్తులు గోవిందా గోవిందా అంటూ స్వామివారిని దర్శించుకున్నట్లు చెప్పారు. ముక్కోటి ఏకాదశి విశిష్టత గురించి ఆయన భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గోవింద నామాల పత్రాలను చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ఓం నమో వెంకటేశాయ అంటూ 108 సార్లు భక్తులు రాశారు. దర్శనం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేశారు. బాల భవన్ ఆధ్వర్యంలో సంగీతం వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని భక్తులకు బాల భవన్ సూపరింటెండెంట్ బండి రాధాకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సంగీత విద్వాంసులచే భక్తి గీతాలు, హరినామ స్మరణ, గోవింద నామాలు లాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి భక్తులను ఆకట్టుకున్నారు.

డిస్ట్రిక్ ఇంచార్జి (సి యం ఆర్ ) కలకోట లక్ష్మయ్య మాట్లాడుతూ వాసవి వనిత క్లబ్ వారు గతములో నిర్వహించిన సామూహిక సీమంతాలలో ప్రకటించిన విధంగా నేడు స్థానిక రూప టైప్ రైటింగ్ ఇన్స్టిట్యూట్ యందు నగదు పారితోషకాన్ని అందించినట్లు తెలిపారు 2023 నుండి నేటి వరకు సుమారు 30 మంది ఆడపిల్లల తల్లిదండ్రులకు పారితోషకాన్ని అందించినట్టు తెలిపారు శివ కార్యక్రమాలలో వాసవి క్లబ్ ఎప్పుడూ ముందుంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కొండ శ్రీనివాసరావు, రుద్రంగి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 10 : విద్యార్థులే ఉపాధ్యాయు లైన వేళా స్వయంగా ఉపాధ్యాయ అనుభవం కోసమే స్వపరిపాల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు సిద్దిపేట పట్టణంలోని శ్రీవాణీ స్కూల్ డైరెక్టర్ సి.హెచ్. సత్యం అన్నారు .ఉపాధ్యాయులుగా తమ పాత్రలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకున్నారని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణలో కూడిన విద్యను అలవర్చుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవాలని వారు ఆకాంక్షించారు.ఈ పరిపాలన దినోత్సవం లో డిఈఓ గా మనీష్ రెడ్డి, ప్రిన్సిపాల్ గా వరుణ్, కరస్పాండెంట్ గా ప్రతీప్ లు పాల్గొన్నారు. స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న వారిలో మొదటి బహుమతి . జి సునైనా, బి. నిహారిక.రెండోవ బహుమతి వి. అక్షిత , బి. ప్రణవి గెలుపొందారు.వారికి పాఠశాల కరెస్పాండెంట్ సి.హెచ్ సత్యం బహుమతి ప్రధానం చేశారు.అన%శీ%తరం విద్యార్థులు మాట్లాడుతూ తరగతిలో ఉపాధ్యాయులు పడే శ్రమను గురించి వారి అనుభావాన్ని పంచుకొని ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృపాకర్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## చిన్నతనంలో నే విద్యార్థులకు అవగాహన కల్పించాలి



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 10 : జిల్లా కేంద్రంలో శుక్రవారం కిడ్జ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. చిన్న పెద్ద అంతా కలిసి పిండి వంటలు ఆటపాటలతో సాంప్రదాయ దుస్తులు ధరించి ఎంతో సంతోషంగా సంక్రాంతి సంబరాలను జరుపుకున్నారు. అనంతరం కరస్పాండెంట్ జి. ఉజ్వల్ మాట్లాడుతూ మన సంప్రదాయాలు, పండుగల గురించి విద్యార్థులకు చిన్నతనంలోనే అవగాహన కల్పించాలని అన్నారు. తెలుగువారి పెద్ద పండగ సంక్రాంతి అని వారు అన్నారు. విద్యార్థినిలు చక్కగా ముగ్గులు వేయడం సంస్కృతికి నిదర్శనమని పాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల నడుమ భోగి మంటలు, హరిదాసులు, రంగవల్లులు, ముగ్గుల పోటీలు నిర్వహించడం ఎంతో సంతోషమని వారు తెలిపారు. అనంతరం పిల్లలకు బహుమతులు అందజేసి పిల్లల నడుమ గాలిపటాలు ఎగురవేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నిత్య స్టాప్, స్వప్న, నాగమణి, సాతునూరి పరిపూర్ణ అనూష తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరిస్త

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 10 : నామీద నమ్మకంతో ఉమ్మడి కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం ఇచ్చిన కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు ఈటల రాజేందర్, లక్ష్మణ్, అరవింద్ ఇతర ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపిన మల్క కొమురయ్య.. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం టీచర్ల సమస్యలను పట్టించుకోవడం లేదు. వారి సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వంతో కొట్లాడుతమని, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 10 సంవత్సరాలు, గడిచిన సంవత్సర కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని టీచర్ల సమస్యలను పట్టించుకోలేదు.. టీచర్లందరితో మాట్లాడినం. బిజెపికి మద్దతు తెలపడానికి రెడీగా ఉన్నారన్నారు. 1994వ సంవత్సరం నుండి నేను విద్యాసంస్థలు నడుపుతున్నాను. 6వేల మంది టీచర్లు మా విద్యాసంస్థలల్లో పని చేస్తున్నారు. ప్రభుత్వ టీచర్లకు, ప్రైవేట్ టీచర్లకు ఒకే సమస్యలుంటాయి. గత 40సంవత్సరాలుగా నేను మంచి విద్యార్థులను తయారు చేస్తూ, టీచర్ల సమస్యలను పరిష్కరిస్తున్నాను.రాజకీయ నాయకులు కూడా విలువలు, జ్ఞానం నేర్చుకొనే వస్తారు. డా.సర్వేపల్లి రాధాక్రిష్ణన్, అబ్దుల్ కలాం పెద్ద ఉదాహరణ. నేను మా ఊరిలో 3వ తరగతి వరకు చదువుకున్నాను. అప్పన్నపేట గ్రామంలో 10వ తరగతి వరకు చదువుకొని, కరీంనగర్ లో ఇంటర్ వరకు చదివి, ఉస్మానియా యూనివర్సిటీలో ఇంజనీరింగ్ పూర్తి చేసాను. గ్రామాల్లోని విద్యార్థులు, టీచర్లు ఎంత ఇబ్బందులు ఎదుర్కుంటున్నారో తెలుసు. టీచర్ల సమస్యలను పరిష్కరించడమే నాలక్ష్యమని, నామీద నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన కేంద్ర, రాష్ట్ర పార్టీ పెద్దలకు ధన్యవాదాలని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో మీడియా ఇంఛార్జ్ ఎన్వీ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## లచ్చ పేట మోడల్ స్కూల్ లో ఫుడ్ ఫెస్టివల్



దుబ్బాక, యదార్థవాది ప్రతినిధి, జనవరి 10 : సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం లచ్చపేట వార్డ్ లో సంక్రాంతి పండుగ సందర్భంగా లచ్చపేట మోడల్ స్కూల్లో శుక్రవారం రోజు ఫుడ్ ఫెస్టివల్, కైట్ ఫెస్టివల్, రంగోలి కార్యక్రమాలను నిర్వహించారు. 6 నుండి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు 12 స్టాల్స్ ఏర్పాటు చేశారు. వీటిలో పండుగల సందర్భంగా తయారు చేసే తీపి పదార్థాలతో పాటు పిండి వంటకాలు, బిర్యానీలను కూడా విద్యార్థులు స్వయంగా తయారు చేసి ప్రదర్శనకు పెట్టారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బుచ్చిబాబు, ఉపాధ్యాయులు, సిఆర్పి నవీన్ తో కలిసి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ భేతి భాస్కర్ సార్ స్టాల్స్ ను వీక్షించి, విద్యార్థులు తయారు చేసిన రకరకాల పదార్థాలను రుచి చూసి విద్యార్థులను అభినందించారు. మధ్యాహ్నం పతంగుల పండుగ రంగవల్లి కార్యక్రమాలలో విద్యార్థులు ఉత్సాహంతో పాల్గొన్నారు.

## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల యాజమాన్యాలకు హెచ్చరిక..

-అదనపు చార్జీలు వసూలు చేస్తే బస్సులు సీజ్

-ప్రయాణికులు రవాణా శాఖ అధికారులకు పిర్యాదు చేయండి

-పండగ పూట ప్రైవేట్ ట్రావెల్స్ ప్రజలను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు

- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 10 : ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు పిర్యాదు వస్తె చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ అధికారులకు ఆదేశాలు జారి చేసిన రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్..సంక్రాంతి పండుగ నేపథ్యంలో తెలంగాణ ఆర్టీసీ ప్రజల సౌకర్యార్థం 6432 ప్రత్యేక బస్సులు నడపాలని నిర్ణయం తీసుకున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులు నేటి నుంచి నడుపుతున్నట్లు పేర్కొన్నారు. ప్రయాణికులకు అవసరమైతే ఆర్టీసీ మరిన్ని బస్సులు నడపడానికి సిద్ధంగా ఉందని ఆర్టీసీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రతి మేజర్ బస్ స్టేషన్ వద్ద ప్రత్యేక అధికారులు ప్రయాణికులకు ఇబ్బందులు కలవకుండా ఏర్పాట్లు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా బస్సుల్లో అదనంగా మహిళలు వచ్చా అవకాశం ఉందని అందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తూ ఎక్కడ ఇబ్బందులు కలిగించవద్దని అధికారులను ఆదేశించారు. మరోవైపు ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. సంక్రాంతి పండగ పూట ప్రయాణికులను అదనపు చార్జీల పేరుతో దోపిడికి గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుతం కొనసాగుతున్న చార్జీలనే వసూలు చేయాలని అదనంగా వసూలు చేస్తే ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు సీజ్ చేస్తామని తెలిపారు. ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు అదనంగా వసూలు చేస్తే ప్రయాణికులు రవాణా శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రయాణికులకు సూచించారు. అధికారులు ఫీల్డ్ లోనే ఉండాలని నిరంతరం తనిఖీలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే స్పందించాలని అదనపు చార్జీలు వసూలు చేసినట్లు తమ దృష్టికి వస్తే బస్సులు సీజ్ చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తమ ప్రభుత్వం ప్రయాణికుల భద్రత, సంక్షేమనికే ప్రాధానత్య కల్పిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. ప్రయాణికులు పండగ సమయంలో జాగ్రత్తగా గమ్య స్థానాలకు వెళ్లాలని సూచించారు.

## సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు



ఆంధ్రప్రదేశ్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 10 : మైనింగ్ వ్యాపారి గాలి జనార్ధన్ రెడ్డి కేసుల విచారణలో సీబీఐకి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారి చేసింది. ఓబులాపురం మైనింగ్ కేసుల్లో గత ఏడాది సెప్టెంబర్ 30న 4 నెలల్లో విచారణ పూర్తి చేయాలని సుప్రీం ఆదేశించినప్పటికీ, సీబీఐ విచారణ పూర్తికాలేదు. ఈ క్రమంలో మరింత గడువు కోరుతూ సుప్రీంకోర్టును సీబీఐ ఆశ్రయించింది. విచారణను 4 నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించింది. మరోసారి గడువు పెంచేది లేదని స్పష్టం చేసింది.

## దుబ్బాకలో ఘనంగా వైకుంఠ ముక్కోటి ఏకాదశి



దుబ్బాక, యదార్థవాది ప్రతినిధి, జనవరి 10 : వైకుంఠ ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారిని దుబ్బాక నియోజకవర్గం ప్రజలు సుభిక్షంగా ఉండాలని వారికి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ఆ స్వామివారు ప్రసాదించాలని వెంకటేశ్వర స్వామిని కోరుకున్నారు. కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు దీవెనలు నియోజకవర్గ ప్రజల పైన ఎల్లప్పుడూ ఉండాలని ఆ స్వామివారికి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక మున్సిపల్ చైర్మన్ గన్నె వనిత, కౌన్సిలర్లు, బి ఆర్ ఎస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ,మండల నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్‌లో భారీగా ట్రాఫిక్



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 10 : సంక్రాంతి స్పెషల్.. హైదరాబాద్‌లో భారీగా ట్రాఫిక్ హైదరాబాద్ నుంచి సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులతో నగరంలోని ప్రధాన రహదారులు కిటకిటలాడుతున్నాయి. సంక్రాంతి ప్రత్యేక బస్సుల కారణంగా ఎంజీబీఎస్, జేబీఎస్, దిల్‌సుఖ్‌నగర్ బస్టాండ్లు ప్రయాణికులతో నిండిపోయాయి. హైదరాబాద్ నుంచి జిల్లాలకు వెళ్లే మార్గాల్లో వాహనాల రద్దీ పెరిగింది. ప్రయాణికుల రద్దీ కారణంగా ఎల్బీనగర్ కూడలి నుంచి పనామా వరకు భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. కేపీహెచ్‌బీ నుంచి హయత్ నగర్ వరకు బస్సులు, ఇతర వాహనాలతో ప్రధాన రహదారి రద్దీగా మారింది.



మంథని యదార్థవాది ప్రతినిధి, జనవరి 10: వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంథని పట్టణంలోని శ్రీలక్ష్మినారాయణస్వామి, శ్రీమంత్రకూట గోపి జన వల్లభ ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి వేడుకలు వైభవంగా నిర్వహించారు. శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయం తెల్లవారుజాము నుండే భక్తులతో నిండిపోయింది. ఉత్తర ద్వారం గుండా విష్ణుమూర్తి స్వరూపుడైన శ్రీలక్ష్మీనారాయణ స్వామి వారిని దర్శించుకునేందుకు శుక్రవారం తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాల దగ్గర బారులు తీరారు. ఆలయ అర్చకుడు ప్రసాదాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. ఈ రోజున మహా విష్ణువును దర్శించుకుంటే వైకుంఠ ప్రాప్తి లభిస్తుందని భక్తుల ఆచంచలమైన నమ్మకం. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయాన్ని భక్తుల సహాయంతో సర్వంగ సుందరంగా పూలతో అలంకరించారు. దీంతో భక్తులు ఆలయంలో ఫోటోలు తీసుకునేందుకు ఆసక్తి చూపారు. శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయాన్ని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిల్ల శ్రీనుబాబు సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. మంథని మున్సిపల్ చైర్మన్ పెండ్రు రమా సురేష్ రెడ్డి తో, పుర ప్రముఖులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అదేవిధంగా మంథని మండలం కన్నాల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సైతం వైకుంఠ ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉత్తర ద్వారం గుండా గ్రామస్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ఆలయ అర్చకులు ముఖేష్ శర్మ పూజలు నిర్వహించగా ఆలయ ఇన్చార్జ్ ముస్కుల జగ్గారెడ్డి, వీరేశం ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.

# భద్రాద్రిలో వైభవంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవం



**ఉత్తర ద్వారంలో భద్రాద్రి రామయ్య భక్తులకు దర్శనం తిలకించి తరించిన భక్తజనం**

**వైకుంఠ రాముడిగా భక్తులకు అనుగ్రహం**

**రామనామ స్మరణలతో మారు మోగిన భద్రాద్రి**



భద్రాద్రి యదార్థవాది ప్రతినిధి, జనవరి 10 : భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా రామయ్య ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు జై శ్రీరామ్... జై జై శ్రీరామ్ అంటూ జయ జయధ్వానాలు చేశారు. వేదపండితులు ముక్కోటి విశిష్టతను వివరించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వీవీఐపీ, వీఐపీ సెక్టార్ లతో పాటు ఇతర సెక్టార్లలోని భక్తులు వేడుకను తిలకించారు. స్థానాచార్యులు భక్తులకు ముక్కోటి ఏకాదశి విశిష్టతను వివరించారు. అర్చకులు 108 ఒత్తులతో వెలిగించిన హారతినికి భక్తులు అందుకున్నారు. ఉత్తర ద్వారం ద్వారా దర్శనం తర్వాత ఉత్సవ మూర్తులను మాడ వీధుల్లో ఊరేగించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్ని ఏర్పాట్లు చేశారు. ఎప్పటికప్పుడు యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ప్రతి సెక్టార్ లో ఏర్పాట్లు పర్యవేక్షణ కు జిల్లా అధికారులను, లైజన్ అధికారులను నియమించారు. బందోబస్తు ఏర్పాట్లును ఎస్పీ రోహిత్ రాజ్ పర్యవేక్షించారు. వేడుకలకు రాష్ట్ర వ్యవసాయ, చేనేత సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి సతీమణి మాధురి రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం, పినపాక, ఇల్లందు, శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్ రావు, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, వికారాబాద్ కలెక్టర్ ప్రతిక్ జైన్ ఐటిడిఎ పిఓ రాహుల్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ దంపతులు, ఎఎస్పీ విక్రాంత్ సింగ్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్. దేవస్థానం ఈ ఓ రమాదేవి తదితరులు హాజరయ్యారు. గరుడ వాహనరూపుడైన రామచంద్రుడు భక్తులకు శ్రీమహావిష్ణువు అలంకారంలో దర్శనమిచ్చారు. అర్చ కులు స్వామివారికి విశేష ఆరాధన, శ్రీరామ పదాక్షరీ మంత్ర సంపుటిత అష్టోత్తర శతనామార్చన, చతుర్వే చాలు, గరుడ ప్రబంధాలు, ఇతిహాసాలు, శరణాగతి గజ్జగరుడ దండం, భక్తరామదాసు రచించిన దాశరథి శతకాన్ని పఠించారు. వైకుంఠ రాముడికి అష్టోత్తర శత హారతినిచ్చారు. భక్తరామదాసు కాలం నుంచి వస్తున్న సంప్రదాయం ప్రకారం భద్రాచలం తహసీల్దార్ శ్రీని వాస్ మూలవరులకు స్నపనం నిర్వహించారు. ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనమిచ్చిన అనంతరం వైకుంఠరాముడు తిరువీధి సేవకు తరలివెళ్లారు. చలువ చప్పర వాహనంపై పెరియాళ్వార్, నమ్మాళ్వార్, మరో వాహనంపై అందా కమ్మ వారు, హనుమత్ వాహనంపై లక్ష్మణస్వామి, గజవాహనంపై సీతమ్మ వారు, గరుడ వాహనంపై శ్రీరామచంద్రమూర్తుల తిరువీధి సేవ సాగింది. మేళతాళాలు, భాజా భజంత్రీలు, వేదమం త్రోచ్చారణ మధ్య శోభాయమానంగా సాగింది. రాపత్తు ఉత్సవాలు ప్రారంభం.

**వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు విజయవంతం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్** అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వారి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం విజయవంత కావడం పట్ల జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ హర్షం వ్యక్తం చేశారు. సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నిర్వహించామని చెప్పారు. ఈ సందర్భంగా ఉత్సవాలు నిర్వహణలో జిల్లా యంత్రాంగానికి సహకరించిన భక్తులకు, పాత్రికేయులకు ధన్యవాదాలు తెలిపారు.

# పర్యాటక ప్రాంతంగా ఖమ్మం ఖిల్లా అభివృద్ధి



**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖిల్లా పైకి వెళ్లే రోప్ వే మార్గం, జాఫర్ బావి పునరుద్ధరణ పనులు, సుందరీకరణ చేసే ప్రాంతాలను సందర్శించిన కలెక్టర్**

ఖమ్మం, యదార్థవాది ప్రతినిధి, జనవరి 10: ఖమ్మం ఖిల్లా పైకి వెళ్లేందుకు ఏర్పాటు చేయనున్న రోప్ వే, జాఫర్ బావి అభివృద్ధి తో ఖమ్మం పర్యాటక ప్రాంతంగా మారుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఖిల్లా ప్రాంతం పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దడంలో భాగంగా జాఫర్ బావి పునరుద్ధరణతో పాటు, పర్యాటకులు సురక్షితంగా ఆహ్లాదకర వాతావరణంలో ఖిల్లా పైకి వెళ్లి సందర్శించే విధంగా రోప్ వే ఏర్పాటుకు కలెక్టర్ ఖిల్లా మెట్ల మార్గం ద్వారా అధికారులతో కలిసి ఖిల్లా పైకి వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఖమ్మం ఖిల్లాకు రోప్ వే ఏర్పాటుకు అనువుగా ఉండే మార్గం, ఎక్విప్మెంట్, ఖమ్మం ఖిల్లాకు రావడానికి రోడ్డు అనుకూలత, పార్కింగ్, టాయిలెట్స్ ఏర్పాటుపై పరిసరాలను తిరిగి కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. అంతకుముందు జాఫర్ బావిని, బావి వైపు జరుగుతున్న అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ డా. శ్రీజతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖిల్లాపై పర్యాటకు లకు ఆహ్లాదం కలిగే విధంగా సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. మంత్రుల ఆదేశాల మేరకు ప్రజలకు అనుకూలంగా, ఖిల్లాకు పూర్వ వైభవం వచ్చే విధంగా తీర్చిదిద్దుతామని అన్నారు. సందర్శకులు ఖిల్లాకు ఎక్కడా కూడా ఇబ్బందులు కలగకుండా వచ్చేలా ఏర్పాట్లతో పాటు ప్రత్యేక హంగులతో లైటింగ్, అనువైన పార్కింగ్ పనులు ప్రారంభిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలోహా కలెక్టర్ వెంట జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, అర్బన్ తహసీల్దారు రవికుమార్, మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు తదితరులు ఉన్నారు.

లాల్ బహదూర్ శాస్త్రి ఉత్తరప్రదేశ్‌లోని మొఘల్ సరాయ్ గ్రామంలో 1904 అక్టోబర్ 2న జన్మించారు. ఎంతో దేశభక్తిగల ఆయన 1921లో సహాయ నిరాకరణోద్యమంలో అడుగుపెట్టారు. స్వాతంత్ర్య పోరాటంలో మొత్తం 9 సంవత్సరాలపాటు జైలులోనే గడిపారు. స్వాతంత్ర్యం అనంతరం ఉత్రప్రదేశ్ రాష్ట్రమంత్రిగా పనిచేసి ఆ తరువాత 1951లో లోక్ సభ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. మహాత్మా గాంధీ ప్రభావంతో అతను మొదట మహాత్మా గాంధీకి, తరువాత జవహర్‌లాల్ నెహ్రూకు నమ్మకస్థుడైన అనుచరుడయ్యాడు. 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అతను భారతదేశ ప్రభుత్వంలో చేరి జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వంలో మొదట రైల్వే మంత్రిగా (1951%–%56), తరువాత హోంమంత్రిగానేకాక ఇతర బాధ్యతలను కూడా చేపట్టాడు. నెహ్రూ అనంతరం ప్రధానమంత్రి పదవిని చేపట్టాడు. అతను 1965 ఇండో–పాకిస్థాన్ యుద్ధం కాలంలో దేశాన్ని నడిపించాడు. అతని నినాదం "జై జవాన్ జై కిసాన్" యుద్ధ సమయంలో బాగా తరువాత దినం తాష్కెంట్లో అతను గుండెపోటుతో మరణించినట్లు చెప్పబడింది. కానీ ఈ మరణానికి అనేక కారణాలు చెప్పబడినప్పటికీ అది సి.ఐ.ఎ ద్వారా జరిగిన ప్రణాళికాబద్ధమైన హత్యగా చెప్పబడింది. కేంద్ర రైల్వే శాఖ మంత్రిగా పనిచేస్తూ రైలు ప్రమాదానికి నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆ తరువాత రవాణా మంత్రిగా, హోంమంత్రిగా పనిచేశారు. 1964లో జవహర్ లాల్ నెహ్రూ ఆకస్మిక మరణం తర్వాత లాల్ బహదూర్ శాస్త్రిగారు ప్రధానమంత్రి అయ్యారు. దేశం ఆర్థిక సంక్షోభంలో ఉంటే గ్రీన్ రివల్యూషన్‌కు బాటలు వేశారు. భారత్–పాకిస్తాన్ దేశాల మధ్య ఒప్పందం కోసం రష్యా చేరిన లాల్ బహదూర్ శాస్త్రి తాష్కెంట్ ఒప్పందంపైన 1966 జనవరి 10న సంతకాలు చేశారు. ఆ మర్నాడు 1966 జనవరి 11న గుండెపోటుతో తాష్కెంట్‌లోనే ఆయన మరణించారు. మరణానంతరం 1966లో భారత ప్రభుత్వం ఆయనకు 'భారతరత్న' ఇచ్చి గౌరవించింది.

# గుర్తింపు నేతలారా స్ట్రక్చర్ సమావేశాలు-సర్క్యులర్స్ ఏవి..?


సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్
SCWU AITUC★
కార్మికుల సమస్యల పై స్ట్రక్చర్ సమావేశంలో ఏకాభిప్రాయం కుదిరింది.
కొత్తగూడెం లో సుదీర్ఘకాలం తర్వాత గురువారం జరిగిన 50వ స్ట్రక్చర్ సమావేశంలో యాజమాన్యానికి మరియు ఏఐటియుసి (గుర్తింపు సంఘం)మధ్య జరిగిన అంశాల మీద ఏకాభిప్రాయం కుదిరింది.
1.మైనింగ్ స్టాఫ్ సూపర్వైజర్స్ ట్రేడ్స్ మెన్ ఈపి ఆపరేటర్లకు మెడికల్ అన్ ఫిట్ అయితే వారికి సూటబుల్ ఎంప్లాయిమెంట్ మీద చర్చించడం జరిగింది.ఇందులో మైనింగ్ టెక్నికల్ సూపర్వైజర్లకు మెడికల్ అన్ఫిట్ అయితే సూటబుల్ ఎంప్లాయ్మెంట్ ఇవ్వడానికి అంగీకారం కుదిరింది.
ట్రేడ్స్ మేన్ లకు మరియు ఈపీ ఆపరేటర్లకు చైర్మన్ తో జరిగే వచ్చే సమావేశంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.
2. డిస్మిస్ అయిన JMET లను అందర్నీ తిరిగి JMET లుగా తీసుకోవడానికి అంగీకరించారు. మిగతా డిస్మిస్ అయిన వారిని కమిటీ వేసి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.
3. ప్రైవేట్ వారితో నడిపిస్తున్న క్యాంటీన్లను కంపెనీ నడపడానికి అంగీకరించారు. క్వాలిటీ/ క్వాంటిటీ పెంచడానికి మరియు కాంట్రాక్టు కార్మికులకు కూడా సదుపాయము కల్పించడానికి ఒప్పుకున్నారు.
4. ఈ.పీ ఆపరేటర్లు D టూ C, C టూ B ఖాళీలతో నిమిత్తం లేకుండా టైం బౌండ్ ప్రమోషన్లు ఇవ్వడానికి అంగీకరించారు.
5. మెరిట్ స్కాల... ను గతంలో 2000 ర్యాంక్ ఉంటే, దీనిని ఎనిమిది వేల ర్యాంకు వరకు ఇవ్వడానికి ఒప్పుకున్నారు.
6. SRP OC మరియు CSP లను సపరేట్ చేసి ఇన్సెంటివ్ ఇవ్వడానికి అంగీకరించారు.
7. వేజ్ బోర్డు లో లేని 11 రకాల అలవెన్స్ లను పెంచుటకు అంగీకరించారు.
8. కొత్త ఇన్సెం...వ్ ను కమిటీ వేసి పరిష్కరించడానికి అంగీకరించారు.
9. N-1 తీసివేయ...నికి ఆడిటు బోర్డులో ఆమోదం తీసుకొని అమలు చేయడానికి అంగీకరించారు.
10. మారు పే...,విజిలెన్స్ కేసులు, మరియు పెండింగ్ డిపెండెంట్ కేసులు వచ్చేనెల జరిగే C&MD సమావేశంలో చర్చించి పరిష్కరించడానికి అంగీకరించారు.
11. ట్రేడ్స్ మెన్లకు జ్యూరిడిక్షన్ అమలు చేయడానికి సర్క్యులర్ ఇస్తారు. హెల్పర్ల విషయంలో డిసెంబర్ లో చైర్మన్ గారితో జరిగే సమావేశంలో నిర్ణయిస్తారు.
12. క్యాడర్ స్కీములను మూడు నెలల్లో పరిష్కరించడానికి అంగీకరించారు.
13. డిసెంబర్ నుండి మార్చి వరకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వాలని యూనియన్ డిమాండ్ మేరకు యాజమాన్యం అంగీకరించింది.

**- నెల దాటినప్పటికి రాని సర్కులర్స్**

**-ముఖ్యంగా డి గ్రేడ్ ఆపరేటర్ల ఎదురుచూపులు**

**-హడావిడి చేశారు,చడిచప్పుడు చేస్తలేరు**

కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 10:గత ఆరు సంవత్సరాల నుండి పెట్టని స్ట్రక్చర్ సమావేశాలను గుర్తింపు సంఘంగా ఎన్నికైన అనతి కాలంలోనే స్ట్రక్చర్ సమావేశాలను పెట్టించామని మెయిన్ స్ట్రీన్ మీడియాలో, సోషల్ మీడియాలో హంగామా చేసిన గుర్తింపు సంఘం నేతలు స్ట్రక్చర్ సమావేశ నిర్ణయాల సర్కులర్ ను ఇప్పించడంలో మాత్రం విఫలమవుతున్నారని చెప్పవచ్చు. ఆ నాటి స్ట్రక్చర్ సమావేశంలో చర్చకు వచ్చిన ప్రతి అంశం పైన నామమాత్రపు చర్చలు చేసి, రానున్న చైర్మన్ అధ్యక్షతన జరిగే స్ట్రక్చర్ సమావేశాల్లో చర్చిస్తామంటూ మాట దాటివేశారు. ఇకపోతే కొన్ని సూత్రప్రాయంగా అంగీకరించారు. వాటి తాలూకు పూర్తి మినిట్స్ ను సైతం బయటకు పొక్కనీయలేదు. ఇదిలా ఉండగా గత అనేక సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఓపెన్ కాస్ట్ "డి" గ్రేడ్ డంపర్ ఆపరేటర్ల ప్రమోషన్ సమస్యలను స్ట్రక్చర్ సమావేశంలో పెట్టి చర్చించారు. ఖాళీలతో సంబంధం లేకుండా ఇవ్వడానికి యాజమాన్యం అంగీకరించిందని ప్రకటించారు. త్వరలోనే ఖాళీలను నింపుతామంటూ ప్రకటనలు సైతం చేసి ఉన్నారు. దీంతో డి గ్రేడ్ ఆపరేటర్లు ప్రత్యక్షంగా కలిసి గుర్తింపు నేతలను అభినందించినట్టు తెలిసింది. కానీ గుర్తింపు నేతలు చేసిన ఈ ప్రకటనలన్నీ పేపర్ల వరకే పరిమితం అయినవి. నెల రోజులు దాటుతున్నప్పటికీ ఎలాంటి సర్కులర్స్ రాలేదు.దీంతో వారి సమస్య ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నచందంగా తయారయింది. ఇప్పటికైనా ఇటు గుర్తింపు సంఘం నేతలు, సింగరేణి యాజమాన్యం తక్షణమే" "డి"ఆపరేటర్లకు ప్రమోషన్ ను కల్పించే సర్క్యులర్ ను విడుదల చేయాలని ఆపరేటర్లు కోరుకుంటున్నారు.

# రైతాంగ సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత

**రైతులు లాభసాటి పంటలను సాగు చేయాలి**

**సత్తుపల్లి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ, సింగరేణి వ్యవసాయ గోదాం పనులకు శంకుస్థాపన, కో ఆపరేటివ్ సొసైటీ, జి.పి. భవనాలను ప్రారంభించిన మంత్రి తుమ్మల**



ఖమ్మం, యదార్థవాది ప్రతినిధి, జనవరి 10: రైతాంగ సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యతగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ, శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.శుక్రవారం మంత్రి సత్తుపల్లి మండలంలో పర్యటించి సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డా. మట్టా రాగమయి దయానంద్ తో కలిసి పలు రోడ్డు నిర్మాణ, సింగరేణి వ్యవసాయ గోదాం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, కో ఆపరేటివ్ సొసైటీ, జి.పి. భవనాలను ప్రారంభించారు.బుగ్గపాడు గ్రామంలో బుగ్గపాడు ఆర్ అండ్ బి రోడ్డు నుండి నాగుపల్లి ఆర్ అండ్ బి రోడ్డు వరకు రోడ్డు నిర్మాణ పనులకు, కాకర్లపల్లి గ్రామంలో బి.టి., సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి కాకర్లపల్లి గ్రామంలో నిర్మించిన కోపరేటివ్ సొసైటీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొత్తగూడెం- పాల్వంచ ప్రాంతంలో కొత్త విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, ఈ నెలలో బృందం పర్యటన కూడా ఉంటుందని అన్నారు. పొలాలకు నీరు, పిల్లలకు చదువు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గం ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిని అందించిందని అన్నారు. బేతుపల్లి కాలువ తన హయాంలో పూర్తి చేశామని, వేంసూరు మండలం నేడు పచ్చగా తయారయిందని అన్నారు. ఆ మండలంలో యువత అమెరికాలో సంపాదించి నేడు హైదరాబాదులో సాఫ్ట్ వేర్ కంపెనీలు ప్రారంభించారని , 40 ఏళ్ళ క్రితం త్రాగునీరు లేని గ్రామాలు నేడు పంటల మయం చేశామని తెలిపారు.సత్తుపల్లి నియోజకవర్గంలో కొత్త వ్యవసాయ సహకార సంఘాలు అవసరమైతే స్థానిక ఎమ్మెల్యేతో సమన్వయం చేసుకుని ప్రతిపాదనలు పంపాలని మంత్రి సూచించారు. సహకార సొసైటీలను బలోపేతం చేయడం ద్వారా ఎరువులు, గోదాములే కాకుండా యంత్ర సామాగ్రి కూడా అందించే కార్యక్రమం శ్రీకారం చుడుతున్నామని అన్నారు. రైతుల ముఖాలలో చిరునవ్వు ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశారని, రైతు బీమా క్రింద 3 వేల కోట్లు, రైతు బంధు క్రింద 7600 కోట్లు అందించారని అన్నారు. జనవరి 26 నుంచి రైతు భరోసా క్రింద రైతుల ఖాతాలలో దాదాపు 10 వేల కోట్లు జమ చేయబోతున్నామని అన్నారు. రాబోయే పంట సీజన్ నుంచి రైతులకు పూర్తి స్థాయిలో పంట బీమా కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు కష్టంగా ఉన్నప్పటికీ రైతుల సంక్షేమం కోసం దాదాపు మొదటి సంవత్సరం 40 వేల కోట్లు ఖర్చు చేశామని, మార్చి లోపుల మరో 10 వేల కోట్లు రైతాంగ పథకాల కోసం ఖర్చు పెడతామని అన్నారు. అనంతరం సత్తుపల్లి మండలానికి చెందిన 59 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి/ షాదీముబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి మండల తహసీల్దార్ యోగేశ్వర రావు, సొసైటీ అధ్యక్షులు, కార్యవర్గం సభ్యులు, సత్తుపల్లి పట్టణ, మండలం ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



లభిస్తుంటాయి. ముఖ్యంగా ఆకుపచ్చ, నలుపు రంగుల్లో ఉండే ద్రాక్షలను చాలా మంది తింటుంటారు. అలాగే ఎరుపు రంగులో ఉండే ద్రాక్ష కూడా మనకు లభిస్తుంది. అయితే ద్రాక్ష పండ్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. ద్రాక్ష పండ్లలో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా అనేక యాంటీ ఆక్సిడెంట్లు, మినరల్స్ ఉంటాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాలు రాకుండా చూస్తాయి. వ్యాధుల నుంచి రక్షణ అందిస్తాయి. కనుక ద్రాక్ష పండ్లను రోజూ తినాలని వైద్య నిపుణులు చెబుతున్నారు.

**గుండె పనితీరుకు..:** ద్రాక్ష పండ్లలో పాలిఫినాల్స్ అధికంగా ఉంటాయి. అలాగే కాటెకిన్స్, యాంథో సయనిన్స్ కూడా ఉంటాయి. ఇవన్నీ యాంటీ ఆక్సిడెంట్ల జాబితాకు చెందుతాయి. కనుక ద్రాక్ష పండ్లను తింటే ఇవి మనకు లభిస్తాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. కణాలను డ్యామేజ్ అవకుండా రక్షిస్తాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఈ పండ్లను తింటే పొటాషియం అధికంగా లభిస్తుంది. ఎక్కువగానే ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో బ్యాక్టీరియా, వైరల్ ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ద్రాక్ష పండ్లలో మెలటోనిన్ అధికంగా ఉంటుంది. ఇది ఒక హార్మోన్. నిద్రను నియంత్రిస్తుంది. కనుక నిద్రలేమి సమస్య ఉన్నవారు రోజూ ద్రాక్ష పండ్లను తింటే ఆ సమస్య నుంచి బయట పడవచ్చు. పడుకున్న వెంటనే గాఢ నిద్ర పడుతుంది.

**కళ్ల ఆరోగ్యానికి..:** ద్రాక్ష పండ్లలో రెస్వెరెట్రాల్ అనే పాలిఫినాల్ సమ్మేళనం ఉంటుంది. ఇది గుండె జబ్బులు రాకుండా చూస్తుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే క్యాన్సర్ రాకుండా చూసుకోవచ్చు. ద్రాక్ష పండ్లలో లుటీన్, జియాజాంతిన్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి కెరోటినాయిడ్స్ జాబితాకు చెందుతాయి. ఇవి కళ్లను సూర్యుని నుంచి వచ్చే అతి నీలలోహిత కిరణాల బారి నుంచి రక్షిస్తాయి. దీంతో కళ్లు సురక్షితంగా ఉంటాయి. ఇలా ద్రాక్ష పండ్లను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కనుక వీటిని రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాల్సి ఉంటుంది.

చేశాడు. అతని ఫోటో వున్న తన ఫోటో అతికించాడు. గాంధీ ఆస్పత్రిలో పనిచేసినట్టు బాగా కవర్ చేశాడు. హాస్పిటల్ యాజమాన్యాలను బురిడీ కొట్టించి గత మూడేళ్లుగా ఆదిలాబాద్, కామారెడ్డి జిల్లాలోని పలు ఆసుపత్రుల్లో పనిచేశాడు. దొరికితే దొంగ దొరకనంత వరకు దర్జాగా డాక్టర్ బాబుగా కటింగ్ ఇచ్చాడు. ఇతను రాసిన ప్రిస్క్రిప్షన్ చూసి? సమ్ థింగ్ ఈజ్ రాంగ్ అని పసిగట్టిన ఓ వ్యక్తి.. పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇంకేం అతను పనిచేస్తున్న హాస్పిటల్‌కు వెళ్లి సర్టిఫికెట్లు వెరిఫై చేస్తే అసలు సంగతి బయటపడింది. దొరకనంత వరకు డాక్టర్‌బాబుగా దర్జా వెలగబెట్టిన ముల్కల రవీందర్..కామారెడ్డి ఖాకీలకు అడ్డంగా బుక్కయ్యాడు. ఎంబీబీఎస్ చదవకుండా డాక్టర్‌గా ఎలా మేనేజ్ చేశాడు. ఆరా తీస్తే నివ్వెరపోయే నిజాలు వెలుగు చూశాయి. తనిఖీ చేస్తే ఫేక్ ఆధార్ కార్డు, మరికొన్ని ఫేక్ సర్టిఫికెట్స్ దొరికాయి. అతని దగ్గరి నుంచి సెల్ ఫోన్, ల్యాప్ ట్యాప్ స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. ఇతనొక్కడే..ఇతనితో దంటగట్టిన ఇలాంటి బాపతుగాళ్లు ఇంకా వున్నారా? అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు కామారెడ్డి పోలీసులు.

# జమ్మికుంట బస్టాండ్ లో కనీస సౌకర్యాలు కల్పించండి..

**సిపిఐ జమ్మికుంట పట్టణ నాయకులు లింగంపల్లి అన్వేష్..**



**జమ్మికుంట యదార్థవాది ప్రతినిధి, జనవరి 10 :** జమ్మికుంట పట్టణం వ్యాపారాపరంగా అభివృద్ధి చెందినదిగా పేరు గాంచింది జమ్మికుంట పట్టణ ప్రజలే కాకుండా చుట్టూ నాలుగు మండల మరియు వివిధ జిల్లాల ప్రజలు కూడ బస్సు ద్వారా రాకపోకలు జరుపుతారు కానీ జమ్మికుంట బస్టాండ్ లో మరుగుదొడ్లు అసౌకర్యవంతగా ఉండటం వల్ల పురుషులు మహిళలు సైతం చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు అదేవిధంగా వాహనాల పార్కింగ్ లేక వాహనదారులు ఇబ్బందులకు గురి అవుతున్నారు ప్రయాణికులను దించడానికి వచ్చిన వాహనాలు బస్టాండ్ లోపలకి వచ్చి వారి బంధువులను దింపేలోపే ఆర్టీసీ, కానిస్టేబుల్ దొంగచాటున వెనకనుండి ఫొటోస్ తీసి చాలాన్లు వేస్తున్నారు కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వాహనాల పార్కింగ్ మరియు మరుగుదొడ్లు ఏర్పాటు చేసి పర్మనెంట్ గా ఒక ఆర్టీసీ, కానిస్టేబుల్ ని నియమించి బస్టాండ్ లోపల కాకుండా బస్టాండ్ బయట ఉండి వాహనాలను లోపలకి రాకుండా చూసి చాలాన్ల నుంచి సామాన్య ప్రజలకి విముక్తి కల్పించాలని సిపిఐ జమ్మికుంట పట్టణ నాయకులు లింగంపెల్లి అన్వేష్, డిమాండ్ చేశారు..



# ప్రజలందరు ఆయురారోగ్యాలతో జీవించాలి

**-శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు**

**-వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీలక్ష్మీనారాయణ స్వామిని దర్శించుకున్న శ్రీను బాబు**



**మంథని యదార్థవాది ప్రతినిధి, జనవరి 10:** మంథని నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని మంథని పట్టణంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామిని కోరుకున్నట్లు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిల్ల శ్రీను బాబు తెలిపారు. శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంథని పట్టణంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయన్ని దుద్దిల్ల శ్రీను బాబు సందర్శించి స్వామి వారినిదర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు శ్రీనుబాబు ని శాలువతో సత్కరించారు. దైవ దర్శనానికి ఆలయానికి వచ్చిన భక్తులను శ్రీనుబాబు ఆప్యాయంగా పలకరించారు. ప్రజలందరికి వైకుంఠ ఏకాదశి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్ లతోపాటు ఇతర నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బోనస్ ఎగవేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర

**సన్నాల పేరుతో బోనస్ కుట్ర చేసిన కాంగ్రెస్**

**రైతు బంధు, రుణమాఫీ బోనస్ అందించడంలో విఫలం**



**నర్సంపేట యదార్థవాది ప్రతినిధి, జనవరి 10:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ, రైతుబంధు, బోనస్ అందించడంలో విఫలం చెందిందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 33.958 మంది రైతులకు 85.24 కోట్ల రూపాయల బోనస్ డబ్బులు చెల్లించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు వరంగల్ రైతు డిక్లరేషన్ లో రైతులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేడు రైతులను ఆదుకోవడంలో విఫలమైందాన్నారు. యాసంగి పంటకాలం ప్రారంభమై రైతు వ్యవసాయం పనులు చేసుకుంటుంటే వారికి పెట్టుబడి సాయం కిందా అందవలసిన రైతు భరోసా అనేక షరతులు విధించి రేపు మాపు అంటూ ఆలస్యం చేస్తూన్నారని విమర్శించాడు. యూరియా కొరతా, కరెంటు కోత, రైతుబారొసా, బోనస్ అందక రైతులను గోసపెడుతున్నారని తెలిపారు.

# ఉష్..అది ఆయుష్...!.?

**- ప్రభుత్వం మారినా పాతవాసనలే..!**
**- అడ్డగోలు జి.ఓకు బలవుతున్న బడుగులు**
**- అంతా వారి కనుసన్నల్లోనే...**
**- అడిగితే అవమానాలు..వేధింపులు**
**- తీరు మారని ఆయుష్కు చికిత్స అత్యవసరం (గిరిధర్ ఆలూరి)**

ఆయుష్ శాఖ అంటే ఒకప్పుడు నిఖార్సైన శాఖ,రోగుల సేవ తప్ప మరో ధ్యాసలేని వైద్యులు,సిబ్బంది..అటెండర్ స్థాయి నుంచి డైరక్టర్ దాకా వారి వారి పనులు వారు నిశ్చింతగా చేసుకుంటూ పోయేవారు. అన్ని వ్యవస్థలలోనూ జోక్యం చేసుకుని వాటిని సర్వనాశనం చేసిన గత ప్రభుత్వం ఈ ఆయుష్లోనూ వైరస్లా జొరబడిరది. అలోపతి వైద్యవిధానంలో సైతం నయం కాని చాలా జబ్బులను నయం చేసే ఆయుష్ విభాగం తన శాఖలో జొరబడిన వైరస్ను కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరునెలలు దాటినా ఏమీ చేయలేని దుస్థితిలో వుంది. వై.ఎస్ జగన్మోహన్రెడ్డి ప్రభుత్వ హయాంలో తీసుకున్న అడ్డుగోలు నిర్ణయాలతో ఆయుష్లో వైద్యం తక్కువ వేదన ఎక్కువగా మారింది. మందుల కొనుగోలు, ఇష్టా రీతిన బదిలీలు,డెప్యుటేషన్లు చేపట్టి ప్రశాంతంగా వుండేశాఖలోఅలజడులుసృష్టించారు. చివరకు ఆయుష్ శాఖలో ఎన్నో ఏళ్ళుగా ఎదురుచూస్తున్న పదోన్నతులు, అనుకూలమైన ప్రదేశాలకు బదిలీలకు కూడా గండి కొడుతూ 16.03.2024 న తీసుకువచ్చిన జి.ఓ 53 పూర్తిగా ఆయుష్ ఉసురుతీసేలా మారింది, ఈ జి.ఓ వల్ల ఎక్కువగా నష్టపోతున్నది ఎస్సీ,ఎస్టీ మైనారిటీలే.

ఆయుష్ శాఖలోని ఎస్సీ,ఎస్టీలకు చెందాల్సిన ఉన్నత పోస్టులను ఇతర పోస్టులకు మారుస్తూ గత ఆయుష్ కమిషనర్ 2024 ఏడాది ఫిబ్రవరిలో ఓ ప్రతిపాదన చేయడంతో అప్పటి ప్రభుత్వం ఆఘ మేఘా ల మీదఆయన ప్రతిపాదనలను కనీసం పరిశీలించకుండా, దాని లో టుపాట్లను ఏమాత్రంపరిగణనలోకి తీసుకోకుండా 16.03.2024న జి.ఒ.ఎం.ఎస్ నెం.53 ను విడుదల చేశారు. సార్వత్రిక ఎన్నికల సమయంలోగుట్టుచప్పుడు లేకుండా తీసుకువచ్చిన ఈ జి.ఓ వల్ల అప్పటిదాకా కొనసాగుతున్న హేతుబద్ధత లేకుండా పోయింది.

ఆయుష్లో కేడర్ స్ట్రెంత్ విషయానికి వస్తే ఆరు పోస్టుల విభజనలో 4 ప్రాంతీయ ఉపసంచాలకుల పోస్టుల్లో రెండు పోస్టులు ఆయుర్వేదం,ఒక పోస్టు యునాని,మరొకటి హోమియోకు కేటాయించారు. ఉదాహరణకు కర్నూలు జిల్లా బనగానిపల్లె ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి చీఫ్మెడికల్ ఆఫీసర్ పోస్టు జిల్లా అదనపు డైరక్టర్ (ఆయుర్వేదం) గా అప్గ్రేడ్ చేయబడిరది.

ఇన్స్ట్రక్టర్ పోస్ట్ 2005 మార్చి 14న జారీ చేసిన జి.ఓ 67 ప్రకారం బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ కు చెందినది,1956లో ఆయుష్ శాఖ ఏర్పడిన తరువాత ఇన్స్ట్రక్టర్ బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ పోస్టులను ఆయుర్వేద వైద్యులతో భర్తీ చేస్తున్నారు. రాష్ట్రంలో ఒక్క యునానీ మెడికల్ స్టోర్ కూడా లేదు. ఆయుర్వేదం విషయానికి వస్తే రాష్ట్రవ్యాప్తంగా అనేక ఫార్మసీలు, డిస్పెన్సరీలు,ఆసుపత్రులు వుండటంతో ఇన్స్ట్రక్టర్ పోస్టును ఆయుర్వేద వైద్యులతో భర్తీచేశారు. రాష్ట్ర విభజన తరువాత జరిగిన ఉద్యోగ విభజనలో ఇన్స్ట్రక్టర్బోర్డ్ఆఫ్ఇండియన్ మెడిసిన్ పోస్టులను ఆయుర్వేద వైద్య విధానం కోసం రాష్ట్రానికి కేటా యించారు. ఇన్స్ట్రక్టర్ బోర్డ్ఆఫ్ఇండియన్ మెడిసిన్ తోపాటు తత్స మానమైనసూపరింటెండెంట్ /సి.ఎం.ఓ/ ఆర్.ఎం.ఓ పోస్టులుకేంద్రంసూచించిన మార్గనిర్దేశనంలో పేర్కొన బడ్డాయి. ఈ కేడర్ స్ట్రెంత్ 4గా మారుతుంది.

ఇదిలా వుండగా రీజన్ డిప్యూటీ డైరక్టర్ పోస్టులు నాలుగు ఆంధ్రప్రదేశ్కు 2 పోస్టులు తెలంగాణకు కేటాయించారు. ఆ నాలుగు రీజనల్ డిప్యూటీ డైర్టర్ పోస్టులను ఆయుర్వేదం,యునానీ,హోమియో విభా గాలకు 2:1:1 నిష్పత్తిగా పంపిణీ చేశారు. దీంతో రూల్ ఆఫ్ రిజర్వేషన్ వర్తించేది. గత ప్రభుత్వం తీసుకువచ్చిన 53 జి.ఓ ప్రకారం పరిపాలనా విభాగం పూర్తిగా గందరగోళంగా మారింది. యునానిలో ఆసు పత్రీలేదు, ఫార్మసీలేదు అయినా 2023లో జరిగిన సాధారణ బదిలీలలో ఇన్స్ట్రక్టర్ బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ పోస్టు యునాని విభాగంతో భర్తీ చేశారు. దీంతో కేడర్ స్ట్రెంత్ నాలుగుకు పడిపోయింది, కేడర్స్ట్రెంత్ 6 కంటే తక్కువ వుంటే పదోన్నతులలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ వర్తించదు,దీని పర్యవసానంగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న ఎస్సీ,ఎస్టీల కేడర్ తగ్గి వారు రూల్ ఆఫ్ రిజర్వేషన్కు దూరం అయ్యారు. ఇది ఒక రకంగా రాజ్యాంగం ఎస్సీ.ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్ల ప్రక్రియకు విఘాతం కలి గించడమే అవుతుంది. ఇన్ని సున్నితమైన అంశాలను పక్కనబెట్టి మొండిగా ఈ జి.ఓను అప్పటి ప్రభుత్వంలో అమలుచేసిన కీలక అధికారులే ఇప్పటికీ వైద్య ఆరోగ్య శాఖలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. జి.ఓ నెం53 మీద అనేక మంది అనేక రకాలుగా తమ అభ్యంతరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినా అవి ప్రభుత్వ పెద్దలదాకా వెళ్ళ కుండా చేయడంలోనూ ఆ కీలక అధికారులు తమ చాకచక్యాన్ని ప్రదర్శిస్తున్నారని తెలుస్తోంది.

కేవలం కొందరు వ్యక్తుల ప్రయోజనాలను కాపాడటానికి మాత్రమే ఈ జి.ఓ తీసుకువచ్చి కొన్ని పోస్టులను తొలగించారు. ఈ జి.ఓను కూడా ఎన్నికల నియమావళి అమలులో వున్నపుడు నోట్ఫైల్ ద్వారా కేబినెట్ ఆమోదం తీసుకుని అమలుచేయడం వెనుక ఎందరు పెద్దల హస్తం వుందోనని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ చీకటి జి,ఓ వెనుక ఎ.పి సెక్రటేరియల్ ఎంప్లాయిస్ అధ్యక్షుడుగా అప్పట్లో పనిచేసిన వెంకటరామిరెడ్డి కీలక పాత్ర పోషించా రన్నది నిర్వివాదాంశం. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నియమితులైన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఇప్పటికీ ఆ శాఖ మీద పూర్తి పట్టు సాధించలేదు. ఆయన మాట కీలక అధికారులు పెద్దగా పట్టించుకుంటున్న దాఖలాలు లేవు. శాఖలో పెత్తనం అప్పుడూ..ఇప్పుడూ ఒకరిద్దరు కీలక అధికారులదే. వీరు తమ శాఖలో ఎన్ని లొసుగులు వున్నా వాటిని తమ పలుకుబడితో కప్పేస్తుంటారని ఆ శాఖలో ఎవరిని అడిగినా చెబుతారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రిని కూడా తప్పుదోవ పట్టించే శక్తి సామర్థ్యాలున్న కీలక అధికారుల విషయంలో ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరవకపోతే ఉద్యోగుల్లో తీవ్ర నిరసనలు ఎదురవ్వక తప్పదు.

**మందుల కొనుగోలులో దారుణాలు**

ఇక గత ప్రభుత్వ హయాంలో ఆయుష్ విభాగంలో మందుల కొనుగోలు అంశలో కూడా అనేక అక్రమాలు జరిగాయి. ఆయుష్ మందుల కొనుగోలు కోసం జగన్ ప్రభుత్వం గోవాకు చెందిన ఓ కంపెనీ నుంచి 20 కోట్లతో కొనుగోలు చేశారు. ఈ కంపెనీకి మన ప్రభుత్వం ఆర్డర్స్ ఇచ్చే నాటికే పలు రాష్ట్రాలు ఆ కంపెనీని బ్లాక్లిస్టులో పెట్టాయి. ఇక్కడ ఇంకో ముఖ్య మైన అంశం పరిశీలిస్తే ఆ కంపెనీ మందులు సరఫరా చేయక మునుపే మొత్తం నగదును చెల్లించేశారు. దీని వెనుక అప్పటి సి.ఎం.ఓలో ఓ కీలక అధికారితో పాటు,వైద్య ఆరోగ్యశాఖ,ఆయుష్ విభాగంలోని కీలక అధికారుల పాత్ర వుందని తెలసింది. గత ప్రభుత్వ హయాంలో ఆయుష్ విభాగంలో కీలక అధికారిగా వున్న ఓ అధికారి కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా మూడునెలల పాటు కొనసాగారు. మందుల కొనుగోలు విషయంలో వచ్చిన ఆరోపణలపై కూటమి ప్రభుత్వం విచారణకు ఆదేశింగా 14 డిస్పెన్సరీలలో తనిఖీలు చేయగా అసలు చాలా చోట్ల మందులే కనిపించలేదు. విశాఖపట్టణం,ఏలూరు,ఒంగోలు,కడప ప్రాంతీయ విభాగాల పరిధిలో విచారణ మొదలు కాగానే కొందరు ఉన్నతాధికారుల ఒత్తిడితో ఆ విచారణ అర్ధంతరంగా ముగిసింది. అప్పటికే విచారణ బృందం శాంపుల్గా చేసిన తనిఖీలలో దాదాపు 2 కోట్ల రూపాయల విలువచేసేమందులు కనిపించలేదు. ఇక పూర్తి స్థాయిలో విచారణచేసి వుంటే మరింత అవినీతి బయటపడేది.

ఇక మరో అంశం విషయానికి వస్తే కేంద్ర ప్రభుత్వం ఆయుర్వేదం,యునాని వైద్యవిధానాలను గ్రామీణుల చెంతకు ఆశా వర్కర్ల ద్వారా తీసుకువచ్చేందుకు దాదా పు 5 కోట్ల రూపాయలు కేంద్రం నిధులు మంజూరు చేసింది. ఈ నిధులు పూర్తిగా తమకు కావాల్సిన వారికి దొడ్డిదారిన చెల్లించి తూతూ మంత్రంగా ఈ కార్యక్రమాన్ని ముగించేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడక ముందు నుంచి వున్న ఆయుష్లో కీలక అధికారి కూటమి ప్రభుత్వలోనూ తన హవా కొనసాగించారు. చివరకు కొందరు మహిళా ఉద్యోగుల ఫిర్యాదుతో అతనని తప్పించి మరొకరిని కూటమి ప్రభుత్వం నియమించింది,ఎంతో ఉన్నతాశయంతో ఏర్పడ్డ ఆయుష్ విభాగానికి మంచి నిబద్ధత కలిగిన అధికారి అప్పగించి తిరిగి గాడిన పెట్టాలని,ఆ దిశగా ప్రభుత్వం యోచిస్తుందని ఆశిద్దాం.


# జమ్మికుంట బస్టాండ్ లో కనీస సౌకర్యాలు కల్పించండి..

**సిపిఐ జమ్మికుంట పట్టణ నాయకులు లింగంపల్లి అన్వేష్..**





**జమ్మికుంట యదార్థవాది ప్రతినిధి, జనవరి 10:** జమ్మికుంట పట్టణం వ్యాపారాపరంగా అభివృద్ధి చెందినదిగా పేరు గాంచింది జమ్మికుంట పట్టణ ప్రజలే కాకుండా చుట్టూ నాలుగు మండల మరియు వివిధ జిల్లాల ప్రజలు కూడ బస్సు ద్వారా రాకపోకలు జరుపుతారు కానీ జమ్మికుంట బస్టాండ్ లో మరుగుదొడ్లు అసౌకర్యవంతగా ఉండటం వల్ల పురుషులు మహిళలు సైతం చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు అదేవిధంగా వాహనాల పార్కింగ్ లేక వాహనదారులు ఇబ్బందులకు గురి అవుతున్నారు ప్రయాణికులను దించడానికి వచ్చిన వాహనాలు బస్టాండ్ లోపలకి వచ్చి వారి బంధువులను దింపేలోపే ఆర్టీసీ, కానిస్టేబుల్ దొంగచాటున వెనకనుండి ఫొటోస్ తీసి చాలాన్లు వేస్తున్నారు కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వాహనాల పార్కింగ్ మరియు మరుగుదొడ్లు ఏర్పాటు చేసి పర్మనెంట్ గా ఒక ఆర్టీసీ, కానిస్టేబుల్ ని నియమించి బస్టాండ్ లోపల కాకుండా బస్టాండ్ బయట ఉండి వాహనాలను లోపలకి రాకుండా చూసి చాలాన్ల నుంచి సామాన్య ప్రజలకి విముక్తి కల్పించాలని సిపిఐ జమ్మికుంట పట్టణ నాయకులు లింగంపెల్లి అన్వేష్, డిమాండ్ చేశారు..



న్యూఢిల్లీ : దేశంలో ఆదాయ అసమానతలు 1950వ దశకంలో కంటే అధికంగా ఉన్నాయని ఓ కార్యాచరణ పత్రం తెలిపింది. పీపుల్ రిసెర్చ్ ఆన్ ఇండియాస్ కన్స్యూమర్ ఎకానమీ (ప్రైస్) అనే సంస్థ రూపొందించిన ఈ పత్రాన్ని ఇటీవలే విడుదల చేశారు. సమ్మిళిత వృద్ధి, సామాజిక-ఆర్థిక సమానత్వం కోసం సమర్ధవంతమైన విధానాలను రూపొందించడానికి ఆదాయ పంపిణీని కచ్చితత్వంతో లెక్కించాల్సిన అవసరాన్ని ఈ పత్రం గుర్తు చేసింది. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ ఎకనమిక్ రిసెర్చ్, ప్రైస్ వంటి సంస్థలు నిర్వహించిన కుటుంబ ఆదాయ సర్వేల ఆధారంగా ఈ పత్రాన్ని రూపొందించారు. వ్యక్తులు, కుటుంబాల మధ్య ఆదాయ అసమానతలను నిర్ధారించడానికి ఉపయోగించిన గణాంక పద్ధతి 'గినీ కోఎఫీషియంట్' ప్రకారం అసమానతల సూచీ 1953-55 మధ్య 0.371గా ఉంటే 2022-23లో 0.410గా ఉంది. సమాజంలోని సంపన్నులు జాతీయాదాయంలో తమ వాటాను గణనీయంగా పెంచుకుంటుంటే గ్రామీణ, అల్పాదాయ వర్గాల ప్రజలు అత్యవసర సేవలు, విద్య, ఆరోగ్య రక్షణ, ఆర్థికావసరాలు పరిమితంగానే పొందగలుగుతున్నారని ఆ పత్రం తెలిపింది. 2015-16, 2020-21 మధ్యకాలంలో దేశంలో ఆదాయ అసమానతలకు సంబంధించిన గినీ సూచిక 0.395 నుండి 0.528కి పెరిగిందని ప్రైస్ సంస్థ సీఈఓ, కార్యాచరణ పత్రం రూపకర్త రాజేష్ శుక్లా తెలిపారు. వరల్డ్ ఇన్ఈక్వాలిటీ డాటాబేస్ (విడ్) ప్రకారం 2023లో దేశంలో అత్యంత సంపన్నులైన ఒక శాతం ప్రజలు 22.6 శాతం

అంటే మధ్యతరగతి ప్రజల ఆర్థిక పరిస్థితి స్థిరంగా ఉన్నదని అవి చెబుతున్నాయి. అయితే విడ్ అంచనాల ప్రకారం జాతీయాదాయంలో మధ్య తరగతి ప్రజల వాటా గణనీయంగా పడిపోయింది. 1953-55లో 41.5 శాతంగా ఉన్న వాటా 2022-23లో కేవలం 27.3 శాతానికి తగ్గిపోయింది. ఇక జనాభాలో చివరి 50 శాతంగా ఉన్న పేదలు, అల్పాదాయ వర్గాల ప్రజలు జాతీయాదాయంలో 15.8 (2020-21) నుండి 25.5 (1961-65) శాతం మధ్య ఆదాయ వాటాను కలిగి ఉన్నారని కుటుంబ సర్వేలు తెలిపాయి. కోవిడ్ సమయంలో ఈ సూచీ 22.8 శాతం మధ్య కొనసాగి మెరుగుదల కనబరచింది. భారతీయ కుటుంబ సర్వేలు, వరల్డ్ ఇన్ఈక్వాలిటీ డాటాబేస్ అంచనాలను పరిశీలిస్తే దేశీయ, అంతర్జాతీయ సర్వేల మధ్య వ్యత్యాసం ఉన్నట్లు అర్థమవుతోంది. అయినప్పటికీ ఈ రెండు సర్వేలు ఇచ్చిన ముగింపు మాత్రం ఒకేలా ఉంది. దేశంలో అత్యధిక ఆదాయం పొందుతున్న వారి చేతిలోనే సంపద పోగుపడుతోంది. జనాభాలో అట్టడుగున ఉన్న 10 శాతం ప్రజలు మాత్రం అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో దేశంలో ఆదాయ అసమానతలు అధికంగా ఉన్న దృష్ట్యా స్థిరమైన, సమ్మిళిత ఆర్థిక వ్యూహాలను రూపొందించుకోవాల్సిన అవసరం ఉన్నదని కార్యాచరణ పత్రం సూచించింది.

వేదికగా దిగ్గజ ఇండియన్ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ వెలుగులోకి తెచ్చాడు. దీంతో ఆనాటి నుంచి సుశీలా మీనా సోషల్ మీడియాలో ట్రెండ్ సెట్ అయింది. ఈమె గురించి చాలామంది ఆరా తీయడం మొదలుపెట్టారు. అలా ఒక్కసారిగా వెలుగులోకి వచ్చింది. సుశీలా మీనా రాజస్థాన్ రాష్ట్రంలో పేద కుటుంబంలో జన్మించింది. అయినప్పటికీ క్రికెట్ మీద ఆమెకు విపరీతమైన ఇష్టం. అందువల్లే అవకాశం వచ్చిన ప్రతి సందర్భంలో తన టాలెంట్ ను నిరూపించుకుంది. అయితే ఆ అమ్మాయి చేస్తున్న బౌలింగ్ సచిన్ టెండూల్కర్ కు ఆసక్తి కలిగించింది. అందువల్లే ఆమె బౌలింగ్ చేస్తున్న వీడియోను తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నాడు. అది కాస్త మిలియన్ వ్యూస్ సొంతం చేసుకు. దీంతో ఒక్కసారిగా ఆమె గురించి దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. ఈక్రమంలో కేంద్ర క్రీడల శాఖ మంత్రి రాజవర్ధన్ సింగ్ రాథోడ్ ఇటీవల రాజస్థాన్ రాష్ట్రంలో పర్యటించారు. ఆ సమయంలో సుశీల తో సరదాగా క్రికెట్ ఆడారు. సుశీల వేసిన ఒక బంతి రాజ వర్ధన్ సింగ్ రాథోడ్ బ్యాట్ మధ్యలో నుంచి వెళ్లి వికెట్లను పడగొట్టింది. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాలలో పెను సంచలనంగా మారింది.సుశీలలో ఉన్న ప్రతిను చూసిన రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్( ఆమెకు ట్రైనింగ్ ఇచ్చేందుకు ముందుకు వచ్చింది. దీనికి సంబంధించి అయ్యే ఖర్చును మొత్తం రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ భరిస్తోంది. సుశీలలో అద్భుతమైన ప్రతిభ ఉందని.. ఆ ప్రతిభకు సరైన శిక్షణ తోడైతే ఆమె అద్భుతంగా రాణిస్తుందని మాజీ క్రికెటర్లు వ్యాఖ్యానిస్తున్నారు. " సుశీల వయసు చిన్నదే. అయినప్పటికీ ఆమె బౌలింగ్ వేసే విధానం అద్భుతం. అందువల్లే సచిన్ టెండూల్కర్ మనసును చూరగొన్నది. తన ఏకంగా ఆమె వీడియోను తన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆమె బౌలింగ్ వేసే విధానం ఎంత నచ్చితే సచిన్ ఆ పని చేశారో అర్థం చేసుకోవచ్చు. సుశీలకు ఇదేవిధంగా ట్రైనింగ్ ఇస్తే ఆమె భవిష్యత్ కాలంలో టీమిండియా మహిళల జట్టును కచ్చితంగా లీడ్ చేయగలుగుతుంది. ఎందుకంటే ఆమె మట్టిలో పుట్టిన మాణిక్యం. కచ్చితంగా క్రికెట్ కు సరికొత్త సొబగులు అద్దుతుంది. ఇందులో ఏమాత్రం అనుమానం లేదని'' మాజీ క్రికెటర్లు వ్యాఖ్యానిస్తున్నారు.రాజస్థాన్ బాలిక సుశీల మీనా.. అచ్చం జహీర్ ఖాన్ మాదిరిగా బౌలింగ్ వేస్తూ అదరగొడుతోంది. గతంలో ఈమె టాలెంట్ ను సచిన్ బయటపెట్టాడు. తాజాగా ఈ బాలిక బౌలింగ్లో కేంద్రమంత్రి రాజ్య వర్ధన్ సింగ్ రాథోడ్ ను క్లీన్ బౌల్డ్ చేసింది.

### గోషామహల్ లో మరోసారి కుంగిన చాక్నవాడి నాలా

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 10: దారుస్సలాం రోడ్డు నుండి చాక్నావాడికి వెళ్లే రోడ్డులో ప్లైవుడ్ దుకాణాల ముందు నాలా కుంగిపోయింది. గురువారం అర్ధరాత్రి 12గంటల ప్రాంతంలో సివరేజ్ పెద్ద నాలా కుంగిపోయింది. పు గతంలో కుంగిన నాలా పనులు కొనసాగుతుండగా మరోవైపు ప్రక్కనే ఉన్న మరో నాలా కుంగి నాలలో క్రషర్ లారీ పడిపోయింది. పెను ప్రమాదం తప్పింది. ప్రాణాలతో లారీ డ్రైవర్ బయటపడ్డాడు. ఇప్పటికి మూడోసారి కుంగిన ఘటన. నాలా మొత్తం పునరుద్ధరించాలని పదే,పదే ఎన్నిసార్లు ప్రభుత్వనికి మొరపెట్టుకున్న అధికారులు పట్టించుకోవడం లేదు. ఇలా నాలాలు కుంగడం వల్ల ప్రాణనష్టం జరిగితే ఎవరు బాధ్యులు అని ప్రశ్నించారు. తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానికులు..ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేసారు. నిత్యం నాలాలు కుంగడం వల్ల రకపోకలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని...తమ సమష్యాను పరిష్కరించకపోతే నాలా పై పెద్ద ఎత్తున్న ఆందోళన చేపడుతము అని హెచ్చరించారు.

# ఖని లో ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయండి

**విదేశీ వ్యవహారల శాఖ మంత్రి జై శంకర్ జి కి లేఖ రాసిన :మద్దెల దినేష్**

**పెద్దపల్లి ఎంపీ పాస్ పోర్ట్ ఖనిలో ఏర్పాటు చేసే విధంగా కృషి చేయండి**

గోదావరిఖని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 10: పెద్దపల్లి జిల్లా గోదావరిఖని లో ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయం ఏర్పాటు చేయాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రి జై శంకర్ జీ కి లేఖ ద్వారా కోరామని ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, దేశంలో ఆర్థిక వ్యవస్థ మరియు ప్రపంచీకరణ విస్తరించినందున పాస్‌పోర్ట్‌లు మరియు సంబంధిత సేవలకు డిమాండ్ పెరిగిందని ఆయన పేర్కొన్నారు. దీన్ని బట్టి, పాస్‌పోర్ట్ సేవలను మెరుగుపరచడంపై దృష్టి సారించి కేంద్ర ప్రభుత్వం మే 2010లో పాస్‌పోర్ట్ సేవా ప్రాజెక్ట్ (పి.ఎస్.పి ) ని ప్రారంభించిందని ఆయన పేర్కొన్నారు. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ తో పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ (పి.పి.పి) మోడ్ లో అభివృద్ధి చేయబడిన ఈ ప్రాజెక్ట్, పాస్‌పోర్ట్ మరియు సంబంధిత సేవల డెలివరీ కోసం సరళమైన, సమర్థవంతమైన మరియు పారదర్శక విధానాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుందని ఆయన అన్నారు. ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయాల జాబితా దేశంలో మొత్తం 37 పాస్‌పోర్ట్ కార్యాలయాలు ఉన్నాయని, పాస్‌పోర్ట్ సేవా ప్రాజెక్ట్‌లో భాగంగా దేశంలో ప్రారంభించబడిన 93 పాస్‌పోర్ట్ సేవా కేంద్రాలకు (పి.ఎస్.కే) ఈ కార్యాలయాలకు



అదనమని ఆయన తెలిపారు. దేశంలోని ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయాలు (ఆర్.పి.ఓ) దేశంలోని ప్రతి మూలలో ఉన్నా, కొన్ని ప్రధాన కేంద్రాలలో లేకపోవడం బాధాకరమని ఆయన అన్నారు.పెద్దపల్లి జిల్లా గోదావరిఖని దాని పొరుగు ప్రాంతాలలో గణనీయమైన జనాభా ఉందని , వారు ఉపాధి మరియు చదువు, వ్యాపారం, ఇతర ప్రయోజనాల కోసం తరచుగా గల్ఫ్ తో పాటు ఇతర దేశాలకు కూడా వెళ్తారని ఆయన పేర్కొన్నారు. గోదావరిఖనిలో ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయం లేకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఫలితంగా, పాస్‌పోర్ట్ సేవలను కోరుకునే వ్యక్తులు కరీంనగర్, నిజామాబాద్, హైద్రాబాద్ లాంటి దూరం ప్రయాణించ వలసి వస్తుందని, దీని వల్ల పాస్ పోర్ట్ కావాల్సిన వారు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాలోనే ప్రాంతీయ ప్రత్యేక పాస్‌పోర్ట్ కార్యాలయం లేకపోవడం వల పౌరులకు అనేక సవాళ్లను ఎదురుకుంటున్నారని , సకాలంలో మరియు అవసరమైన పాస్‌పోర్ట్-సంబంధిత సేవలకు వారి ప్రాధాన్యతను అడ్డుకుంటుందన్నారు. గోదావరిఖనిలో ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం వల్ల స్థానిక నివాసితులు ఎదుర్కొంటున్న భారాలు గణనీయంగా తగ్గుతాయన్నారు. పాస్‌పోర్ట్ దరఖాస్తు ప్రక్రియను క్రమబద్ధీకరించవచ్చు మరియు వారు ప్రస్తుతం పడుతున్న కష్టాలను తగ్గించవచ్చన్నారు. గోదావరిఖనిలో పాస్‌పోర్ట్ కార్యాలయాన్ని ప్రారంభించడం వల్ల ప్రభుత్వ కీలకమైన సేవలకు అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ విషయంలో విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి స్థానిక పెద్దపల్లి ఎంపీ కూడా శ్రద్ధ వహించి ప్రజల అవసరాలను గుర్తించి పరిశీలన చేయాలని, పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం గోదావరిఖని వాసులకు సులభతరమైన పరిపాలనా ప్రక్రియలను చేయడానికి ఒక అద్భుతమైన ముందడుగు పడుతుందన్నారు. కేంద్ర మంత్రి మరియు ఎంపీ వంశీ ఈ విషయంలో అవసరమైన చర్యలు తీసుకుంటారని మరియు అందుకు అవసరమైన చర్యలను తీసుకోవాలని ఆయన పంపిన లేఖలో కోరామని దినేష్ తెలిపారు

## వరంగల్ లో ఆన్ లైన్ మోసం

వరంగల్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 10: ఆన్ లైన్ ఎగ్జామ్ సెంటర్ ఏర్పాటు పేరున వరంగల్ నగర శివారులోని ఓ ప్రముఖ కాలేజీని సైబర్ కేటుగాళ్లు మోసం చేయగా.. సంబంధిత కాలేజీ ప్రిన్సిపల్ సాయంత్రం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.వరంగల్ నగర శివారులోని ఓ ప్రముఖ కాలేజీ మెయిల్ ఐడీకి 2024 సెప్టెంబర్ 18న గవర్నమెంట్ జాబ్స్, ఇతర ఆన్ లైన్ ఎగ్జామ్స్ కండక్ట్ చేసేందుకు సెంటర్ ఏర్పాటు కోసం బెంగళూరుకు చెందిన ఓ ప్రముఖ కంపెనీ నుంచి మెయిల్ వచ్చింది.బెంగళూరు కు చెందిన సంస్థ, కాలేజీతో కలిసి సంయుక్తంగా ఆన్ లైన్ ఎగ్జామ్స్ నిర్వహించేందుకు అంగీకారం కోసం మెయిల్ పంపించగా.. ఇక్కడి కాలేజీ యాజమాన్యం అందుకు ఓకే చెప్పింది. దీంతో అవతలి వైపు నుంచి పరీక్షల నిర్వహణ కోసం అప్లికేషన్ ఫామ్ ను మెయిల్ ద్వారానే పంపించగా.. దానిని కాలేజీ యాజమాన్యం ఫిల్ చేసి తిరిగి అదే మెయిల్ ఐడీకి పంపించేశారు.ఆ తరువాత ఎగ్జామినేషన్ సెంటర్ అగ్రిమెంట్ కోసం డాక్యుమెంట్స్ పంపించాల్సిందిగా కోరడంతో కాలేజీ యాజమాన్యం ఆ పని కూడా పూర్తి చేసింది.కాలేజీ యాజమాన్యం ఎగ్జామినేషన్ సెంటర్ నిర్వహణకు అగ్రిమెంట్ కాపీలు పంపించగా. రిజిస్ట్రేషన్ కోసం రిఫండబుల్ ఫీజు పేరున రూ.42,600 పంపాల్సిందిగా అవతలి నుంచి రిప్లై వచ్చింది. దీంతో వారు చెప్పిన ప్రకారం కాలేజీ యాజమాన్యం అమౌంట్ పంపించింది. ఆ తరువాత కాలేజీ బిల్డింగ్ ప్లాన్, ఓనర్ షిప్ డాక్యుమెంట్స్, కరెంట్ బిల్, ఇంటర్నెట్ కనెక్షన్ వివరాలు సేకరించి, గత డిసెంబర్ నెలలో ఎగ్జామినేషన్ ఎక్విప్ మెంట్ సంయుక్తంగా కొనుగోలు చేయాల్సి ఉంటుందని, అందుకు రూ.2.95 లక్షలు పంపించాల్సిందిగా కోరడంతో కాలేజీ అకౌంట్ నుంచి పంపించారు.తరువాత అదే నెలలో ఎక్విప్ మెంట్, ఫర్నిచర్ ట్రాన్స్ పోర్ట్ కోసం రూ.79 వేలు , ఫర్నిచర్ ఇన్సురెన్స్ పేరున రూ.2.6 లక్షలు పంపించాల్సిందిగా మళ్లీ మెయిల్ చేయడంతో ఆ మొత్తాన్ని కూడా వారు చెప్పిన అకౌంట్ కు బదిలీ చేశారు. ఇంతవరకు బాగానే ఉండగా, ఆ తరువాత సంబంధిత కంపెనీ నుంచి కాలేజీ యాజమాన్యానికి ఎలాంటి ఫోన్ కానీ, మెయిల్ కానీ రాలేదు.ఇదివరకు కాలేజీ యాజమాన్యానికి కాల్స్ వచ్చిన ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసినా కలవకపోవడంతో సంబంధిత వివరాలు జోడించి ఈ నెల 6వ తేదీన పోలీసులకు కాలేజీ ప్రిన్సిపల్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బీఎన్ఎస్ 318(4), ఐటీ యాక్ట్ 66డీ సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# వరుస రైతుల ఆందోళనల వెనుక రాజకీయమా...

రైతుల ఆందోళనకు తలొగ్గి గతంలో వెనక్కి తీసుకున్న మూడు సాగు చట్టాల్లోని అంశాలకు వేరే ముసుగులు తగిలించి తిరిగి ప్రవేశపెట్టేందుకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఎత్తులు వేస్తున్నదా? అప్పట్లో వాటి రద్దు సందర్భంగా ఇచ్చిన హామీల అమలు కోసం ఇప్పుడు పోరాడుతున్న రైతులు ఇదే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) కోసం పంజాబ్-హర్యానా సరిహద్దుల్లోని శంభు వద్ద రైతులు పది నెలలుగా ఆందోళన చేస్తుంటే వారితో చర్చలకు ముందుకు రాకపోగా, ఇప్పుడు రద్దు చేసిన సాగు చట్టాలకు మించిన భయంకరమైన యంత్రాంగాన్ని మరో రూపంలో తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించడం రైతులను కలవరపాటుకు గురిచేస్తున్నది.పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం వంటి డిమాండ్లతో నవంబరు 26 నుంచి రైతు నేత, క్యాన్సర్ వ్యాధి గ్రస్తుడు 70 ఏళ్ల జగ్జిత్ సింగ్ దల్లేవాల్ నిరవధిక నిరశన దీక్ష చేపట్టడం యావత్ దేశం దృష్టిని ఆకర్షించింది. . పంజాబ్ హర్యానా సరిహద్దు లోని ఖనౌరీ శిబిరం వద్ద ఆయన దీక్ష ప్రారంభించడంతో రైతులు గత కొన్నాళ్లుగా సాగిస్తున్న ఆందోళన కొత్త మలుపు తిరిగి మరింత బలోపేతం అయింది. రానురాను ఆయన ఆరోగ్యం క్షీణిస్తుండటంతో సమీప ఆస్పత్రికి తరలించి వైద్యం అందించాలని పంజాబ్ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది.. అయితే దల్లేవాల్‌కు వైద్యం అందించడానికి వెళ్తే రైతు సంఘాలు అడ్డుకుంటున్నాయని పంజాబ్ ప్రభుత్వం చేతులెత్తేసిందిఇదే సమయంలో దల్లేవాల్ నిరశన దీక్షకు సుప్రీం కోర్టు జోక్యంతో బ్రేక్ పడుతోందన్న తప్పుడు అభిప్రాయం దుమారం రేపింది.ఈ అపనింద పడడంతో పంజాబ్ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు మందలించింది. తాము దల్లేవాల్ ఆరోగ్యంపై ఆందోళన చెందుతున్నాం తప్ప ఆయన నిరశన దీక్షకు ఎక్కడా బ్రేకు వేయలేదని వైద్యం తీసుకుంటూ నిరశన దీక్ష సాగించవచ్చని స్పష్టం చేసింది. ఇది అందరికీ తెలియజెప్పాలని పంజాబ్ ప్రభుత్వానికి సూచించింది. ఇదిలా ఉండగా తమ డిమాండ్లకు కేంద్రం ఒప్పుకుంటేనే దల్లేవాల్ నిరసన దీక్షను విరమిస్తారని రైతు నాయకులు సుప్రీం కోర్టుకు స్పష్టం చేశారు. రైతుల రుణమాఫీ , స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు పంటలకు కనీస మద్దతు ధరకుచట్టబద్ధత , మూడు వ్యవసాయ చట్టాలపై గతంలో ఆందోళన సాగించిన రైతులపై ఉన్న కేసులను ఎత్తి వేయడం ఇవన్నీ నెరవేర్చాలని సంయుక్త కిసాన్ మోర్చా, భారతీయ కిసాన్ యూనియన్( ఏక్తా యుగ్రహాన్ ) తదితర ప్రధానవ్యవసాయ సంఘాలు ఎంతగా అభ్యర్థించినా ప్రభుత్వాల నుంచి ఎలాంటి చొరవ కనిపించ లేదు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించడానికి హామీ ఇవ్వలేని కేంద్ర ప్రభుత్వం ఎరువులపై సబ్సిడీ పెంచుతూ ఇటీవల నిర్ణయం తీసుకోవడం రైతులపై కపట ప్రేమ నాటకమే.అమోనియం పాస్ఫేట్ ఎరువుపై అదనపురాయితీ కింద రూ. 3850 కోట్ల వరకు వన్‌టైమ్ ప్యాకేజీగా ఇవ్వడానికి నిర్ణయించినట్టు ప్రభుత్వం గొప్పగా చెప్పుకొంటోంది. ఇక ప్రధాని మోడీ అమాంతం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ప్రగల్భాలు పలుకుతున్నారు. సేద్యానికి ఎరువులు అవసరమే కానీ, పండించిన పంటలే గిట్టుబాటు ధరకు అమ్ముడు పోనప్పుడు ఎరువుల సబ్సిడీ వల్ల రైతులకు ఏం కలిసివస్తుంది ? గతంలో కేంద్రం తీసుకొచ్చిన సాగు చట్టాలను నిరసిస్తూ రైతులు సాగించిన ఉద్యమాన్ని కేంద్రం ఎంతగా ఉక్కుపాదం మోపి అణగదొక్కిందో, ఎలా నేరస్థులను చేసిందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు రైతులపై ప్రేమ నటించడం పిల్లి రొయ్యల మొలతాడు కట్టుకుని రుద్రాక్షమాలలు ధరించిన సామెత గుర్తుకు వస్తుంది. ఆనాడు రైతుల ఆగ్రహానికి బెంబేలెత్తిన మోడీ సర్కారు అప్పటికప్పుడు ఆ మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేసినట్టు ప్రకటించి చేతులు దులుపుకుంది. కానీ మళ్లీ దొడ్డిదారిన ఆ మూడు వ్యవసాయ చట్టాలను ప్రవేశ పెట్టేందుకు పావులు కదుపుతోందని వార్తలు వస్తున్నాయి.ఈ చట్టాలపై కొత్తగా అభిప్రాయాల సేకరణకు అన్ని రాష్ట్రాలకు కొత్తపాలసీ కాపీలు పంపారని ఆప్ అధినేత కేజ్రీవాల్ ఆరోపిస్తుండటంలో వాస్తవం లేకపోలేదు. నేషనల్ పాలసీ ఫ్రేమ్‌వర్క్ ఆన్ అగ్రికల్చరల్ మార్కెటింగ్ ముసాయిదా పాలసీని ఇటీవల కేంద్రం ప్రకటించింది. దీనిని దృష్టిలో పెట్టుకునే కేజ్రీవాల్ దాని గుట్టుబయటపెట్టారు. అయితే విధానపరమైన అంశాలు, శాంతిభద్రతలు, రాజకీయాలు ఇవన్నీ ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నప్రస్తుత పరిస్థితుల్లో సుప్రీం కోర్టు విధించిన గడువు , మార్గదర్శకాలు ఏ విధంగా ప్రభావం చూపిస్తాయో అన్నది చర్చకు వస్తోంది. కోర్టులు ఇందులో జోక్యం చేసుకొనే సంగతి ఎలా ఉన్నా ప్రభుత్వాలు మాత్రం తమవంతు బాధ్యతగా, ఇలాంటి ఆందోళనలకు పరిష్కారం చూపించడమే సమంజసం. రైతుల డిమాండ్లు ప్రభుత్వం ముందు చాలా రోజులుగా పెండింగ్‌లో ఉన్నాయి. వ్యవసాయ సంక్షోభం బహుముఖాలుగా వెంటాడుతోంది. ఈ నేపథ్యంలో నెలలు, సంవత్సరాల పాటు శాశ్వతంగా రైతులు ధర్నాలు, నిరసనలు కొనసాగించడం , ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దేశానికి నష్టమే. దల్లేవాలా దీక్ష విరమించాలని వస్తున్న అభ్యర్థనలను ఆయన మద్దతుదారులు పక్కన పెడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అలా అభ్యర్థనలు చేస్తున్నవారు ప్రభుత్వ ఏజెంట్లన్న ముద్ర పడుతోంది. అలాగే కొందరి ఒత్తిళ్ల వల్ల దల్లేవాల్ దీక్షను కొనసాగిస్తున్నారన్న ఆపోహలకు తావీయరాదు. దల్లేవాల్ ఒంటరిగా దీక్ష చేయడం కన్నా ఉమ్మడిగా కొంతమంది రైతులతో కలిసి దీక్ష కొనసాగించడం ఆయన ఆరోగ్యానికి భద్రత కలిగిస్తుందని కొందరు రైతు నాయకులు సలహాలు ఇస్తున్నారు. వీటిని దల్లేవాల్ వర్గీయులు పరిశీలన లోకి తీసుకోవడం అవసరం. ఈ పరిస్థితుల్లో దల్లేవాలా ఆరోగ్యానికి ఎలాంటి ముప్పుకలగబోదని . హర్యానా, పంజాబ్ , కేంద్ర ప్రభుత్వాలు భరోసా ఇవ్వడం తక్షణ కర్తవ్యం. ఎన్‌పీఎఫ్ఏఎం నిస్సందేహంగా రద్దు చేసిన వ్యవసాయ చట్టాలకు 'బ్యాక్ డోర్ ఎంట్రీ' ఇస్తుందని ఎస్‌కేఎం నేత రాజేవా ల్ చెప్తున్నారు. కొత్త ముసాయిదా విధానంతో ప్రైవేటు వ్యాపారులకు గిడ్డంగులు నిర్మించుకునేందుకు అనుమతి లభిస్తుందని, కాబట్టి ఇది ఆమోదయోగ్యం కాదం టున్నారు. ఏది ఏమైనా ఈ పాలసీని వ్యతిరేకించి తీరుతామని రైతులు భీష్మించుక్కూర్చున్నారు. రైతు సంఘాలను మరోమారు ఏక తాటిపైకి తెచ్చి దీనికి వ్యతిరేకంగా పోరాడుతామని, ఇందుకోసం ఎంతవరకైనా కొట్లాడతామని ఆ సంఘం నేతలు హెచ్చరిస్తున్నారు.ఇదిలా ఉండగా, రైతులతో చర్చలు ఎప్పుడు ప్రారంభిస్తారని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాను మీడియా ప్రశ్నించగా, సుప్రీం కోర్టు సూచనల మేరకు తమ ప్రభుత్వం వ్యవహరిస్తుందని వెల్లడించారు. అంటే కేంద్ర అధిష్ఠాన కటాక్షం పైనే అంతా ఆధారపడి ఉందన్న మాట!



ఒకప్పుడు కేవలం వయస్సు మీద పడిన వారికి మాత్రమే గుండె పోటు వచ్చేది. కానీ ఇప్పుడు చాలా చిన్న వయస్సులో ఉన్నవారు కూడా గుండె పోటు బారిన పడి ప్రాణాలను కోల్పోతున్నారు. ప్రస్తుతం గుండె పోటు అనేది కామన్ అయిపోయింది. అయితే ఇది చాప కింద నీరులా విస్తరిస్తుండడంతో ప్రతి ఒక్కరు తమ గుండె ఆరోగ్యంపై దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. కచ్చితంగా గుండె ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటే గుండె పోటు బారిన పడతారు. అయితే కొన్ని రకాల సూచనలు పాటిస్తే గుండె పోటు రాకుండా ఉండవచ్చు. హార్ట్ ఎటాక్ రాకుండా ముందుగానే నియంత్రించవచ్చు. ఇక అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.

**కొలెస్ట్రాల్ స్థాయిలు..:** మీ శరీరంలో కొవ్వు స్థాయిలు ఎల్లప్పుడూ నియంత్రణలో ఉండేలా చూసుకోండి. ముఖ్యంగా కొలెస్ట్రాల్ 130 మిల్లీగ్రాముల కన్నా తక్కువ ఉండేలా చూసుకోండి. లేదంటే రక్త నాళాల్లో కొలెస్ట్రాల్ పేరుకుపోయి రక్త సరఫరాకు ఆటంకం ఏర్పడుతుంది. దీంతో బీపీ పెరిగి హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశం ఉంటుంది. కనుక శరీరంలో ఉండే కొలెస్ట్రాల్‌పై దృష్టి పెట్టాలి. కొలెస్ట్రాల్ లెవల్స్ ఎల్లప్పుడూ నియంత్రణలో ఉండేలా చూసుకోవాలి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా కాపాడుకోవచ్చు. అదేవిధంగా మీరు తీసుకునే ఆహారంలో నూనె పదార్థాలు లేకుండా జాగ్రత్త పడండి. నూనె పదార్థాలను అధికంగా తింటే శరీరంలో కొలెస్ట్రాల్ ఎక్కువగా పేరుకుపోతుంది. ఇది హార్ట్

నిత్యం ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. అనుక్షణం ఏదో ఒక రకంగా ఆందోళన చెందుతున్నారు. కానీ వీటిని తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉంటే హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశాలు పెరుగుతాయి. కనుక వీటిని తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. ఇందుకు గాను మీకు ఇష్టమైన సంగీతం వినడం, పుస్తకాలను చదవడం చేయాలి. లేదా రోజూ ప్రకృతిలో కాసేపు గడిపితే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. దీంతో గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

**బీపీ..:** బీపీని కూడా కంట్రోల్ లో ఉండేలా చూసుకోవాలి. సాధారణ వ్యక్తులకు బీపీ 120/80 ఉండాలి. ఇంతకన్నా ఎక్కువ లేదా తక్కువగా బీపీ ఉండడం మంచిది కాదు. ఇది హార్ట్ ఎటాక్‌లను కలగజేస్తుంది. కనుక బీపీ ఎల్లప్పుడూ నియంత్రణలో ఉండేలా జాగ్రత్త వహించాలి. అలాగే బరువును కూడా కంట్రోల్‌లో ఉంచాలి. బరువు సరిగ్గా ఉంటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నియంత్రించవచ్చు. బరువును తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. దీంతో ఆరోగ్యంగా ఉండవచ్చు. అలాగే రోజూ కచ్చితంగా వ్యాయామం చేయాలి. శారీరక శ్రమ ఉండేలా చూసుకోవాలి. కనీసం 30 నిమిషాల పాటు అయినా సరే వ్యాయామం చేయాలి. ఇక ఉప్పును కూడా తక్కువగా తినాలి. ఇలా పలు సూచనలను పాటిస్తే గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు.



**పెద్దపల్లి యదార్థవాది ప్రతినిధి, జనవరి 10:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్న ఎంపీ ప్రజల శ్రేయస్సు, పాడి పంటల సమృద్ధి, సుఖ సంతోషాల కోసం ప్రార్థించి నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు ఎంపీ శాలువాతో సత్కరించి,స్వామివారి తీర్థప్రసాదాలను అందజే శారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం పెద్దపల్లి ప్రజల ఆధ్యాత్మిక జీవనంలో ముఖ్యమైనదిగా వెలుగొందుతున్నా దన్నారు.ఈ ఆలయాన్నిమరింతఅభివృద్ధి చేసేం దుకు తన ఎంపీ లాడ్స్ నిధులను వినియోగిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# సామినేని స్థానాన్ని ఎవరు భర్తీ చేస్తారు...



**విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 10:** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట వైసిపిలో కొత్త తలనొప్పి మొదలైందట. ఎన్నికల ఫలితాల తరువాత ఆ పార్టీని నడిపించే నాయకుడు లేక నియోజకవర్గం నేతలు తలలు పట్టుకుంటున్నారట. ఏరి కోరి మరీ వైసీపీ బాధ్యతలు అప్పగించిన ఉదయభాను పార్టీని వీడడంతో.. చివరికి నియోజకవర్గంలో నడిపించే నాయకుడు లేక.. కొత్త నాయకుడు రాకపోతాడా? అంటూ ఎదురు చూపులు చూస్తున్నారు.ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గం ఒకప్పుడు తెలుగుదేశం పార్టీకి కంచుకోట. అలాంటి నియోజకవర్గంలో వైసీపీ జెండాను ఒక్కసారి రెపరెపలాడించి.. ఆ పార్టీ కి నియోజకవర్గంలో ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చారు వైఎస్ రాజశేఖర్ రెడ్డి, జగన్‌లకి వీర విధేయుడైన సామినేని ఉదయభాను . కాంగ్రెస్ పార్టీని వీడి జగన్ పక్షాన చేరిన తర్వాత గత మూడు పర్యాయాలుగా నియోజకవర్గ నాయకుడిగా ఆయనే వైసీపీని నడిపిస్తూ వచ్చారు . 2014 , 2019, 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ తరఫున తన అదృష్టాన్ని పరీక్షించుకున్న సామినేని ఉదయభాను 2019 ఎన్నికల్లో మాత్రమే వైసీపీ తరపున గెలిచారు.వైసీపీ జెండాను జగ్గయ్యపేట నియోజక వర్గంలో పార్టీ ఎగరేశామన్న ఆనందం ఉదయభానుకి ఒక్కసారే దక్కింది. 2014 ఎన్నికల్లో వైసీపీ నుంచి సామినేని ఉదయభాను పోటీచేసినా టీడీపీ అభ్యర్థి శ్రీరాం తాతయ్య చేతిలో ఓటమి పాలయ్యారు. అనంతరం 2019 సార్వత్రిక ఎన్నికల్లో శ్రీరామ్ తాతయ్యను ఓడించగలిగారు. అయితే 2024 సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ సామినేని ఉదయభానుకి పరాజయం తప్పలేదు. అంతవరకు బాగానే ఉన్నా 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలవ్వగానే ఉదయభాను వైసీపీకి రాజీనామా చేసి జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సమక్షంలో ఆ పార్టీలో చేరి కృష్ణాజిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. దాంతో ఇప్పుడు జగ్గయ్యపేట నియోజకవర్గానికి వైసీపీ నాయకుడు ఎవరు అనే చర్చ మొదలైంది.నియోజకవర్గంలో సామినేని ఉదయభాను పార్టీని వీడటంతతో ఇప్పుడు ఆ పార్టీని నడిపించే నాయకుడు నియోజకవర్గంలో లేరని ఆ పార్టీ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జగన్ అధికారంలో ఉన్నప్పుడు మంత్రి పదవి ఇవ్వలేదని, 2024 సార్వత్రిక ఎన్నికల్లో సైతం తిరిగి సీటు కేటాయించే విషయంలో సైతం మీన మేషాలు లెక్కించారని అలకబూనిన సామినేని ఉదయభాను ఎన్నికల ఫలితాలు తర్వాత వైసీపీకి గుడ్ బై చెప్పేసారు. దాంతో నియోజకవర్గంలో నెలకొన్న పరిణామాలు, వస్తున్న మార్పులతో నియోజకవర్గానికి కొత్త నాయకుడు రాకపోతారా? అని ఆ పార్టీ శ్రేణులు ఎదురు చూస్తున్నాయి.నియోజకవర్గంలో బలమైన నేతలుగా టీడీపీ నుంచి ఉన్న ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య, జనసేన పార్టీలో జాయిన్ అయిన సామినేని ఉదయభాను లాంటి నేతలను ఎదుర్కోవాలంటే జగ్గయ్యపేట లాంటి నియోజకవర్గం లో అన్ని రకాలుగా బలమైన నాయకుడు అవసరమని వైసీపీ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి. ఉదయభాను జగ్గయ్యపేటలో కాంగ్రెస్ తరపున రెండు సార్లు, వైసీపీ నుంచి విజయం సాధించారు. శ్రీరాం తాతయ్య టీడీపీ అభ్యర్థిగా మూడో సారి గెలిచారు. అలాంటి లీడర్లు ఇద్దరు ఇప్పుడు మిత్రపక్షాల్లో ఉండటంతో వైసీపీకి సమర్థుడైన నేతను వెతకడం కత్తి మీద సామే అంటున్నారు.సామినేని ఉదయభాను పార్టీ మారినా క్యాడర్ మాత్రం వైసీపీని వదలలేదని లీడర్ గురించి క్యాడర్ వెనకడుగు వేయాల్సిన అవసరం లేదని అ పార్టీ శ్రేణులు అంటున్నాయి. అదేమంటే గత ఎన్నికల్లో కూటమి వేవ్‌లో సైతం వైసీపీ 52 వేల ఓట్లు దక్కించుకుని 16 వేల ఓట్ల తేడాతోనే ఓడిపోయిందని ధీమా వ్యక్తం చేస్తున్నాయి . అంత వరకు బానే ఉన్నా సామినేని ఉదయభాను పార్టీని వీడగానే ఆయన ప్రధాన అనుచరుడు కేడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ అయిన తన్నీరు నాగేశ్వరావు కు తాత్కాలికంగా జగ్గయ్యపేట నియోజకవర్గం ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. శ్రీరామ్ తాతయ్య, సామినేని ఉదయభాను లాంటి నేతలను ఎదుర్కోవడానికి ఆయన సరిపోరన్న అభిప్రాయం వ్యక్తం అవుతుందిఅదలా ఉంటే మార్పులు చేర్పులతో జగ్గయ్యపేట నియోజకవర్గం రాజకీయం ఆసక్తిగా మారింది. శ్రీరాం తాతయ్య, సామినేని ఉదయభాను ఒకప్పుడు కాంగ్రెస్‌లో మిత్రులుగానే కొనసాగారు. కాంగ్రెస్ పార్టీలో కీలక నేతలుగా పని చేశారు. శ్రీరాం తాతయ్య రాష్ట్ర విభజన ఎఫెక్ట్‌తో టీడీపీలో చేరారు. సామినేని ఉదయభాను మాత్రం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగి అనంతరం వైసీపీ ఆవిర్భావం తర్వాత ఆ పార్టీలో చేరి అభ్యర్థిగా బరిలోకి తిరిగి రెండుసార్లు ఓటమి చెంది ఒకసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు.ఇప్పుడు ఇద్దరూ కూటమి పార్టీల్లోనే ఉండటంతో రాజకీయ మిత్రులయ్యారు. వారిద్దరినీ ఎదుర్కొనేంత బలమైన నాయకుడిని జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఎవరున్నారా అని వైసీపీ వెతుక్కునే పనిలో పడింది. ప్రస్తుతం జగ్గయ్యపేట వైసీపీలో కన్ఫ్యూజన్ నెలకొన్న పరిస్థితుల్లో కొత్త నాయకుడికి పగ్గాలు అప్పగించాలని, అన్ని విధాలా సమర్థుడైన నాయకుడ్ని తెర మీదకు తీసుకు రావాలని వైసీపీ వర్గాలు ఆశిస్తున్నాయి. చూడాలి మరి అత్యంత కీలకమైన జగ్గయ్యపేట నియోజకవర్గంలో వైసీపీకి అంత బలం ఉన్న నాయకుడు ఎవరు దొరుకుతారో?

# సిఐటియు ఆధ్వర్యంలో మంథని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు ఆశా వర్కర్ల ధర్నా

**-క్యాంపు కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేత**



**మంథని యదార్థవాది ప్రతినిధి, జనవరి 10:** సిఐటియు ఆధ్వర్యంలో మంథని ఎమ్మెల్యే కార్యాలయం ముందు శుక్రవారం ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని ధర్నా నిర్వహించి కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ ఆశ వర్కర్లు చాలీచాలని వేతనాలతో పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారని ఫిబ్రవరి నెలలో జరిగే బడ్జెట్ సమావేశాల్లో పిక్స్ డ్ వేతనం 18 వేల రూపాయలు నిర్ణయించి ప్రమాద బీమా 50 లక్షలు ఇవ్వాలని మట్టి ఖర్చుల కింద 50 వేల రూపాయలు ఇచ్చి పీఎఫ్, ఈఎస్ఐ కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే సమ్మె సందర్భంగా కుదుర్చుకున్న ఒప్పందాలను అమలు చేసి ఇంకా ఇతర సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తీసుకొని ఆశాల వర్కర్ల న్యాయపరమైన డిమాండ్లను వచ్చే బడ్జెట్ సమావేశాల్లో చర్చించి ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు అమృత,విజయ,స్వప్న,సునీత కళ్యాణి,మల్లీశ్వరి,రమ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు



**మంథని యదార్థవాది ప్రతినిధి, జనవరి 10:** మంథని పట్టణంలోని గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల (బాలికలు) లో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విద్యార్థునిలకు శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ ముగ్గుల పోటీకి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ హాజరై మాట్లాడుతూ సాంప్రదాయానికి నిలువుటద్దంగా సంక్రాంతి పండుగ అని తెలియజేస్తూ సాంప్రదాయాలను విద్యార్థినిలు ఎవరు మర్చిపోకూడదని ఇప్పటికే పల్లెటూరులో సైతం పండగలను మర్చిపోతున్నారని హరిదాసు వేషాలు గంగిరెద్దులు ఎక్కడా కానరావడం లేదని సంక్రాంతి పండగ ఉమ్మడి కుటుంబాలతో సంతోషంగా జరుపుకునే రోజులు లేకుండా పోయాయని నేటి సోషల్ మీడియా కాలంలో విద్యార్థినిలు ఎవరు కూడా పండగ సంప్రదాయాలను విస్మరించవద్దని సాంప్రదాయాలను కాపాడడం కోసమే ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ముగ్గుల పోటీల అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మరియు యాజమాన్యంతో కలిసి విజేతల పేర్లను నిర్ణయించడం జరిగిందని తెలియజేశారు. ముగ్గుల పోటీ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీలత అధ్యాపక బృందం తో పాటు డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గొర్రెంకల సురేష్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు బందెల రాజ్ కుమార్, డివైఎఫ్ఐ నాయకులు అన్వేష్ ,కృష్ణ రమేష్ కళాశాల విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ చైర్మన్ శింగిరి కొండ మాధవశంకర్ ఇరుముడి

**నర్సంపేట యదార్థవాది ప్రతినిధి, జనవరి 10,:** నర్సంపేట పట్టణం యందు ఈరోజు జనవరి 10 2025 శుక్రవారం రోజున ఉదయం శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణం యందు ఆలయ అర్చకులు ఫ్రాన్స్ సతీష్ తివారి పూజ నిర్వాహణలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఇరుముడి స్వీకరిచారు. 45 రోజులు మాల దీక్షలో ఆలయం నందు తెలంగాణ స్టేట్ పలు జిల్లాల, గ్రామాల నివాసితులు ఇతర దేశాల యందు అనేక విధాలుగా ఉన్న భక్తులు మన తెలంగాణ రాష్ట్రం జిల్లాల గ్రామాల భక్తులకి మాలదర స్వాములకు అనేక దాతలుచే 43 రోజులు మహా అన్నదానం నిర్వహిస్తూ, పడిపూజలు పల్లి వేట, పంపారట్టు, శబరిమలైలా మురిపిస్తూ కార్యక్రమాలు చేసినటువంటి ఆలయ కమిటీ సభ్యులు విజయవంతంగా ముగించుకున్నారు. చివరి ఈరోజు ఇరుముడి స్వీకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శింగిరికొండ ఆండాలమ్మ, రజని,శీతల్ మాదరాపు, చంద్రశేఖర్ గుప్తా, దోమకుంట్ల సదానందం, సింగిరికొండ రామ్ రాజ్, చింతల కమలాకర్ రెడ్డి, దొడ్డ రవీందర్ గుప్తా, వజినే పెల్లి వెంకటేశ్వర్లు శారద, శ్రీనివాస్ చెంచారావు,మల్యాల రాజు, దేశి రాము లచ్చుమ్మ కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోళ్లకే కాదు గుడ్లకు డిమాండే



**ఒంగోలు యదార్థవాది ప్రతినిధి, జనవరి 10:** సంక్రాంతి సమీపిస్తోంది. కోడిపందాలకు శిబిరాలు సిద్ధమవుతున్నాయి. పందెం కోళ్ళు ప్రత్యేకంగా శిక్షణ తీసుకుంటున్నాయి. దీంతో కోస్తాంధ్రలో సందడి నెలకొంటోంది. అక్కడా ఇక్కడా అన్న తేడా లేకుండా ఇదే సందడి నెలకొంది. పందెం కోళ్ళకే కాదు.. అవి పెట్టే గుడ్లకు కూడా భలే డిమాండ్. ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా 700 రూపాయల వరకు పలుకుతోంది ఒక్క గుడ్డు ధర. పందెంకోడి ఏంటి? గుడ్లు పెట్టడం ఏంటి? అని అనుకుంటున్నారు కదా? తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదివావాల్సిందే. ప్రకాశం జిల్లా తీర ప్రాంతంలోని కొత్తపట్నం, సింగరాయకొండలో గుడ్లను జాతి పెట్టలతో పొదిగించి.. పుంజులను ప్రత్యేకంగా సంరక్షిస్తుంటారు. వాటినే పందెం కోళ్ళుగా బరిలో దింపుతారు. కోస్తాంధ్రతో పాటు ఉభయగోదావరిజిల్లాల్లో కోళ్ల పందాలు జరుగుతాయి. కానీ అక్కడి పుంజులను మాత్రం అందించేది ప్రకాశం జిల్లాపందెం కోళ్లలో రకరకాల కోళ్లు ఉంటాయి. వీటిలో ప్రధానంగా తూర్పుకోడి, పెర్విన్ కోడి, భీమవరం కోడి, ఎర్ర మైల, అబ్రాస్ మైల, కాకి నెమలి, తెల్ల నెమలి, నల్లపడ కోడి, కాకి డేగ, ఎర్ర కక్కెర, తెల్ల కోడి, కాకి నెమలి, పెట్టమారు వంటి పుంజులు సంక్రాంతి బరిలో దిగుతాయి. అయితే ఈ పుంజులకు సంబంధించి పుట్టుక వెరైటీగా ఉంటుంది. నల్ల పెట్ట, డేగ పెట్ట, తెల్ల పెట్ట, బూడిద రంగు పెట్ట, అబ్రాసు పెట్ట, కక్కెర పెట్టలు పందెం కోడిపుంజులతో కలవడం ద్వారా.. గుడ్లు పెడతాయి. కానీ ఇది పొదగవు. ఈ గుడ్లను ప్రత్యేక నాటు కోళ్లతో పొదిగిస్తారు. అందుకే ఈ గుడ్డుకు అంత ధర. ఒక్కో గుడ్డు 400 నుంచి 700 వరకు విక్రయిస్తారు. డిమాండ్ బట్టి వీటి ధర పెరిగిపోతుంటుంది. అయితే ఈ గుడ్లు తినే కంటే.. పందెం కోళ్ళుగా తీర్చిదిద్దేందుకు ఎక్కువగా మొగ్గు చూపుతుంటారు. భరత్ పెరగడానికి అదే కారణం.నాటు కోళ్లతో పొదిగించే క్రమంలో.. గుడ్డు పెట్టిన తర్వాత మూడు వారాలకు పిల్ల అవుతుంది. అప్పటినుంచి రెండేళ్ల పాటు వాటికి ప్రత్యేక ఆహారం పెడతారు. సుమారు ఏడాదిన్నర పాటు రాగులు, సజ్జలు పెడుతుంటారు. తరువాత ఆరు నెలలు కాలం బాదం, ఖర్జూరం, అంజూర్, యాలుక, రసగుల్లా, రంగుల ద్రాక్ష, క్రిస్మస్, నాటు కోడి గుడ్డు వంటి బలవర్ధకమైన ఆహారాన్ని పెడతారు. కొన్నింటికి పోతు మాంసం కూడా పెడుతుంటారు. దీనిని తినడం ద్వారా పుంజు బలంగా ఉండడమే కాక బరిలో అవతలి పుంజును సమర్థవంతంగా ఎదుర్కొంటుంది. అయితే కొత్తపట్నం, సింగరాయకొండ మండలాల్లో ఇదో కుటీర పరిశ్రమగా మారింది. కొంతమంది కోడిగుడ్లను అమ్ముకుంటూ ఉపాధి పొందుతుండగా.. మరికొందరు పందెం పుంజులను విక్రయించి జీవనం సాగిస్తున్నారు.



**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 10:** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు జనంలోకి ఎప్పుడు వస్తారు? 2023వ సంవత్సరం నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి ఓడిపోయిన తర్వాత నుంచి ఆయన తన గజ్వేల్ నియోజకవర్గంలోని ఎర్రవెల్లి ఫామ్ హౌస్‌లోనే ఉంటున్నారు. సంవత్సరం గడిచిపోయినా ఇప్పటివరకు ఆయన శాసనసభలోకి అడుగుపెట్టలేదు. శాసనసభ్యుడిగా శాసనసభ స్పీకర్ ఛాంబర్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. చిన్న ప్రమాదం కారణంగా కొద్ది మాసాలపాటు విశ్రాంతిలో ఉన్నప్పటికీ ఆయన ఫామ్ హౌస్ నుంచే రాజకీయాలు చేస్తూ ఉన్నారు. కొద్ది రోజులు ఓటమి భారం, ఆ తర్వాత ప్రమాదంలో గాయపడి విశ్రాంతి, ఆ వెనువెంటనే కూతురు కవిత ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కొన్ని మాసాలపాటు జైలుకు వెళ్లడం.. వీటితోటే మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావుకి సంవత్సర కాలం గడిచిపోయింది.ఆయన ఆరోగ్యం బాగుపడింది. కవిత జైలు నుంచి వచ్చారు. అయినా ఆయన ఇంకా బయటికి రావడంలేదు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో పెద్దలు ఎన్నిసార్లు ఎన్ని విధాలుగా కవ్వించినా ఆయననుండి ఎటువంటి స్పందనా లేదు. 'కెసిఆర్ సభకు వస్తే ఏ విషయం మీదనైనా చర్చకు మేము సిద్ధం, ఎన్నిరోజులైనా శాసనసభ సమావేశాలు నిర్వహించడానికి వెనుకాడం' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా సవాల్ చేశారు. అయినా కెసిఆర్ నుంచి ఎటువంటి స్పందనా లేదు. నిన్ననే పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా ఒక మాట అన్నారు. శాసనసభకు రాని వ్యక్తికి ప్రతిపక్ష నాయకుడి హోదా ఎందుకు? అని. ఇంతకూ కెసిఆర్ ఎప్పుడు బయటికి వస్తారు? ఇప్పుడు దీనిమీదనే చర్చ జరుగుతోంది రాజకీయ వర్గాల్లో. ఆయన బయటికి రాకపోవడం గురించి భారత రాష్ట్ర సమితి కార్యాధ్యక్షుడు, మాజీ మంత్రి కెటి రామారావు పత్రికల వారితో మాట్లాడుతూ 'ఓడిపోతే రెస్ట్ తీసుకుంటానన్న కెసిఆర్ అదే పని చేస్తున్నారు ఇప్పుడు. సరైన సమయంలో ఆయన బయటకు వస్తార'ని చెప్పారు. ఆ సరైన సమయం ఎప్పుడు వస్తుందా అని భారత రాష్ట్ర సమితి రెండవ శ్రేణి నాయకులు, కార్యకర్తలు, కెసిఆర్ అభిమానులకంటే ఎక్కువగా రావడమా, రాకపోవడమా, వస్తే ఎప్పుడు రావడం, ఏ విధంగా రావడం, ఆయన రాజకీయ వ్యూహాలు ఏమిటి అనేది పూర్తిగా ఆ పార్టీకి సంబంధించిన వ్యవహారమే అయినా దాని మీద చర్చ జరగడాన్ని ఎవరూ ఆపలేరు కదా. 1970లలో సిద్ధిపేటలో యువజన కాంగ్రెస్ నాయకుడిగా జీవితం ప్రారంభించి, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలోకి దూకి 2014 లో రాష్ట్రాన్ని సాధించుకునే వరకు ఆయన రాజకీయాల్లో చురుకైన పాత్ర నిర్వహించడం కూడా కెసిఆర్ సంవత్సర కాలంగా రాజకీయాలకు ఎందుకు దూరంగా ఉన్నారని చర్చించుకునేందుకు ఆ స్కారం కల్పించింది. ఇంతకూ కెసిఆర్ సంవత్సరకాలంగా బయటకు రాకపోవడానికి కారణం ఏమిటి? ముఖ్యమంత్రిగా ఉంటే తప్ప శాసనసభకు వెళ్లరా? సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన కెసిఆర్ ఇలా ఎలా ఆలోచిస్తారు?.ప్రజా తీర్పును మన్నించి ప్రతిపక్షంలోకి వచ్చినవాళ్లు మళ్లీ ఐదు సంవత్సరాలు కష్టపడి ప్రజల మన్నన పొంది తిరిగి అధికారంలోకి రావడానికి పని చేస్తారు. ఇలా అధికారం కోల్పోయిన సీనియర్ రాజకీయ నాయకులు అనేక మంది ప్రతిపక్షంలో ఉండి పని చేయడం, నిర్మాణాత్మక సలహాలు ఇవ్వడం, ప్రభుత్వం సరిగ్గా నడుస్తున్నదీ లేనిదీ గమనించడం, తప్పులు జరిగితే నిలదీయడం, పోరాటాలు చెయ్య డం అనేది అనేక సందర్భాల్లో జరుగుతూ వచ్చేదే. వయసులో తనకంటే చిన్నవాడు ముఖ్యమంత్రి అయ్యారనో, తనకు గిట్టనివాడు ముఖ్యమంత్రి అయ్యారనో శాసనసభ ముఖం చూడని నాయకులు చాలా తక్కువ మంది ఉంటారు. 1980 ద శకంలో ఈశాన్య రాష్ట్రమైన అసోంలో విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమించారు. ఆల్ అ స్సాం స్టూడెంట్స్ యూనియన్ (ఆసు)కు నాయకత్వం వహించిన యువకుడు ప్రఫుల్ల కుమార్ మహంత ఆ వెంటనే జరిగిన ఎన్నికల్లో గెలిచి అస్సామ్ గణపరిషత్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి అయినప్పుడు, అంతకుముం దు ముఖ్యమంత్రిగా ఉన్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హితేశ్వర సైకియా ప్రతిపక్షంలో కూర్చున్నారు. తర్వాత మళ్ళీ ప్రఫుల్లని ఓడించి ఆయన ముఖ్యమంత్రి అయ్యారు మరోసారి. తొలిసారి ముఖ్యమంత్రి అయ్యేనాటికి ప్రఫుల్ల కుమార్ మహంతకు రాజకీయాలతో అసలు సంబంధమే లేదు. విశ్వవిద్యాల యం నుంచి నేరుగా ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించాడు. హితేశ్వర్ సైకియా కంటే వయసులో కూడా ప్రఫుల్ల చాలా చిన్నవాడు. మరి ఆనాడు హితేశ్వర్ సైకియా తనకంటే ఇంత చిన్నవాడు తనను ఓడించి ముఖ్యమంత్రి అయ్యారని చెప్పి శాసనసభకు పోకుండా ఉన్నాడా? ఇలాంటి ఉదాహరణలు మనకు అనేకం కనిపిస్తాయి. ఇవేవీ చంద్రశేఖరరావు గారిని శాసనసభకు తీసుకువచ్చేందుకు ఉపయోగపడలేదు.ప్రస్తుత శాసనసభలో తన స్థాయి నాయకులెవరూ లేరు కాబట్టి రాకూడదు అనుకుంటున్నారేమో తెలియదు. ఆయన అలా అనుకుంటూ ఉంటే మాత్రం పొరపాటు చేస్తున్నారు. భారత రాష్ట్ర సమితిగా రూపాంతరం చెందిన తెలంగాణ రాష్ట్ర సమితిలో ఇతర నాయకులు ఎంతమంది ఉన్నా ప్రత్యక్ష రాజకీయాల్లో ఆయన లేకుండా పోవడంవల్ల జరిగే నష్టాన్ని నివారించలేరు. భారత రాష్ట్ర సమితి మళ్లీ అధికారంలోకి వస్తుందా రాదా అనే విషయం పక్కనపెడితే చంద్రశేఖరరావు ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండటంవల్ల అసలుకే మోసం వస్తుందేమో! ఏప్రిల్ 27న వరంగల్‌లో జరుగుతుందని చెప్తున్న పార్టీ ఆవిర్భావ సభలో కెసిఆర్ ఎటువంటి నిర్ణయాన్ని ప్రకటించబోతున్నారనే విషయం మీద చర్చ జరుగుతున్నది. ఈ సంవత్సర కాలం ఆయన చక్కబెడుతున్న కెటి రామారావు ఫార్ములా ఈ- కార్ రేసుల వ్యవహారంలో ఎసిబి, ఇడి విచారణని ఎదుర్కోబోతున్న సమయంలోనే ఆయన సోదరి కవిత బిపి కార్డు చేత పట్టుకుని బయటకు రావడం చర్చనీయాంశమైంది. ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో కొద్ది మాసాలపాటు జుడీషియల్ రిమాండులో తీహారు జైల్లో ఉండి వచ్చిన కవిత నిన్నమొన్నటిదాకా చాలా మౌనంగా ఉన్నారు. ఉద్యమకాలంలో ఆమె ప్రారంభించిన తెలంగాణ జాగృతి కార్యకలాపాలు దాదాపుగా మూతపడ్డాయి. కవిత ఇక రాజకీయాలనుంచి విరమించుకుంటారు అనే ఒక అభిప్రాయం అందరిలో కలుగుతున్న తరుణంలో ఆమె ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన డిజిగ్నేటెడ్ కమిషన్‌కు ఒక మెమొరాండం ఇవ్వడం ద్వారా మళ్లీ తెర మీదికి వచ్చారు. స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల విషయం నిర్ధారించడం కోసం రాష్ట్రప్రభుత్వం డెజిగ్నేటెడ్ కమిషన్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.కవిత బయటకు వచ్చిననాటికి ఇంకా కెటిఆర్ మీద ఎసిబి కేసు పెట్టలేదు. మంత్రివర్గ నిర్ణయం లేకుండా ఒక విదేశీ సంస్థకు కోట్లాది రూపాయలు చెల్లించారన్న విషయంలో కేసు పెట్టబోతున్నారనే వార్త మాత్రం బయటకు వచ్చింది. ప్రస్తుతం ఈ కేసును కొట్టివేయాలని చెప్పి కెటి రామారావు కోర్టుకు వెళ్లడం, కోర్టు ఇప్పుడే ఆయనను అరెస్ట్ చేయవద్దని ఎసిబికి ఆదేశాలు జారీ చేయడం తెలిసిందే. ఈ కేసులో కెటి రామారావు అరెస్ట్ కాక తప్పదు, జైలుకుపోక తప్పదు కాబట్టి ప్రత్యామ్నాయంగా కెసిఆరే కవితను బయటికి తీసుకొచ్చారు అని కూడా చెప్పుకుంటున్నారుబయటకు వస్తూనే బిసి రిజర్వేషన్ల అంశం తీసుకుని కవిత ముందుకు పోవడానికి ఇంకో కారణం కూడా ఉండొచ్చు. 2014లో రాష్ట్రం ఏర్పడి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండీ భారత రాష్ట్ర సమితి రైతులకే ప్రాధాన్యత ఇచ్చిన విషయం తెలిసిందే. అధికారంలో ఉన్న తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో పదకొండు దశల్లో 70 లక్షల మంది రైతులకు 73 వేల కోట్ల రూపాయలు రైతుబంధు పథకం కింద సాయం అందించినా పరాజయం తప్పకపోవడంతో ఇప్పుడు వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ అంశాన్ని ఎత్తుకోవాలని ఆ పార్టీ ఆలోచిస్తున్నట్టు అర్థం అవుతున్నది. రైతులు ఎక్కువ సంఖ్యలో ఉన్న గ్రామీణ తెలంగాణాలోనే భారత రాష్ట్ర సమితికి గత సంవత్సరం జరిగిన ఎన్నికల్లో ఎక్కువ నష్టం జరిగిన విషయం తెలిసిందే.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేలో తెలంగాణ జనాభాలో 55 శాతం బిసిలే అన్న లెక్కలు తేలడం, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిల రిజర్వేషన్ల శాతం నిర్ణయించడానికి ప్రభుత్వం డిజిగ్నేటెడ్ కమిషన్‌ను నియమిం చడం, ఆ కమిటీ కూడా రేపో మాపో తన నివేదిక సమర్పించనుం డటం కూడా బిఆర్ఎస్ బిసి అంశాన్ని తీసుకుని ముందుకు పోవాల నుకోవడానికి కారణం కావచ్చు. అధికారంలో ఉన్నంత కాలం బిసిలను బిఆర్ఎస్ పట్టించుకోలేదని, ఇప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చాక కూడా నాయకత్వం ఒకే కుటుంబం చేతుల్లో ఉన్నదనే విమర్శలు అధికారపక్షం నుండి ఎదుర్కోవాల్సి రావడం కూడా మరో కారణం కావచ్చు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విలేఖరులతో మాట్లాడుతూ బిసిల మీద అంత ప్రేమ ఉంటేబిఆర్ఎస్ మూడుప్రధానపదవుల్లో(పార్టీ అధ్యక్షుడు, కార్యాధ్యక్షుడు, ప్రతిపక్షనాయకుడు) ఒకటి బిసిలకు ఇవ్వొచ్చు కదా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బిసిల రిజర్వేషన్లను ఖరారు చేసి వచ్చే నెల ఫిబ్రవరిలోస్థానిక సంస్థలఎన్నికలకు పోవచ్చునన్న వార్త వినిపిస్తున్నది. మరి కవిత ప్రస్తుతం ఎత్తుకున్న బిసి జెండా బిఆర్ఎస్‌కు స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్ఫలితాలను ఇస్తుందో లేదో చూడాలి.



**కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 10:** టీఎన్జీవోల సంఘం కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యవర్గం శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయింది. హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులుగా దారం శ్రీనివాస్ రెడ్డి.. కార్యదర్శిగా సంగేం లక్ష్మణరావు లు ఎన్నికయ్యారు.కరీంనగర్ లోని టీఎన్జీవోల సంఘ భవనంలో టీఎన్జీవోల సంఘం కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ యొక్క ఎన్నికల కార్యక్రమం జరిగింది. ఈ ఎన్నికలకు డిస్టిక్ కోపరేటివ్ ఆఫీస్ నుండి కామరపు అశోక్ కుమార్ ఎన్నికల అధికారి గా ఎన్నికలు నిర్వహించారు. ఇట్టి ఎన్నికల్లో ప్రతి డైరెక్టర్ పోస్టుకు సింగిల్ నామినేషన్ రావడంతో 9 మంది డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు. అదేవిధంగా హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులుగా దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శిగా సంగేం లక్ష్మణరావు, డైరెక్టర్లుగా ప్రభాకర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, రాజేష్ భరద్వాజ్, గంగయ్య, ఇరుమల్ల శారద, రాజేశ్వరి, జల్లలుద్దిన్ అక్బర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఈ సందర్భంగా దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో హౌస్ బిల్డింగ్స్ సొసైటీని పటిష్టపరుస్తూ ప్రతి ఉద్యోగికి సహకరిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సహాధ్యక్షులు ఓంటేల రవీందర్ రెడ్డి కేంద్ర సంఘం నాయకులు సర్దార్ హర్మీంధర్ సింగ్ తిమ్మాపూర్ అధ్యక్షులు పోలు కిషన్, నాయకులు రమేష్ గౌడ్, సబితా రెడ్డి హర్మేందర్ సింగ్ మన్మీత్ సింగ్ మహేష్ బరిగేల శ్రీనివాస్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన బీజేపీ ఎమ్మెల్సీ



**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 10 :** అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని(చెక్కులు) బీజేపీ ఎమ్మెల్సీ ఏ వి ఎన్ రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. రామంతపూర్ వెంకట సాయి నగర్( సాయి కృష్ణానగర్), చెందిన మధ్య బోయిన జ్యోతి భర్త శివకు,42,000 బాలకృష్ణ నగర్ కు చెందిన మానస తండ్రి కి 29,000 /- రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ఎమ్మెల్సీ ఏ వి ఎన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఏ వి ఎన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరం లాంటిదని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో పోరెడ్డి మహేశ్వర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ ఏ విజయేందర్ రెడ్డి, మధ్య బోయిన ఐలేష్ యాదవ్, రమేష్, రాజు, మధ్య బోయిన శివ యాదవ్, ఆర్ గోవింద్, సిహెచ్ శ్రీనివాస్ గౌడ్, అశోక్ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## భారత్ మెట్రో... నయా రికార్డ్...



**న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 10:** ప్రపంచవ్యాప్తంగా రెండవ అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్‌తో దేశంగా అవతరించేందుకు భారతదేశం సిద్ధమవుతోంది. అర్బన్ మొబిలిటీలో ప్రధాన మైలురాయిని సాధించడానికి సిద్ధంగా ఉంది. భారత్‌లో మెట్రో రైలు నెట్‌వర్క్ 1000 కి.మీలకు పెరిగింది. ఇంత పెద్ద నెట్‌వర్క్‌తో, చైనా, అమెరికా తర్వాత ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద మెట్రో రైలు నెట్‌వర్క్ కలిగిన దేశంగా భారతదేశం అవతరించింది.ఈ క్రమంలోనే మెట్రో సేవలను మరింత విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఢిల్లీ మెట్రో మెజెంటా లైన్ పొడిగింపును ప్రధాని నరేంద్ర మోదీ నేడు ప్రారంభించనున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని సాహిబాబాద్, ఢిల్లీలోని న్యూ అశోక్ నగర్ మధ్య నిర్మించిన ఢిల్లీ-ఘజియాబాద్-మీరట్ నమో భారత్ కారిడార్‌లోని 13 కిలోమీటర్ల పొడవైన సెక్షన్‌ను కూడా ఆయన ప్రారంభిస్తారు. సాహిబాబాద్, న్యూ అశోక్ నగర్ మధ్య నమో భారత్ కారిడార్‌లోని 13 కిలోమీటర్ల అదనపు ఢిల్లీ సెక్షన్‌ను ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం ప్రారంభిస్తారని అధికారులు తెలిపారు. కొత్తగా ప్రారంభించే 13 కి.మీ విభాగంలో, ఆరు కి.మీ భూగర్భంలో ఉంది. కారిడార్‌లోని ఆనంద్ విహార్‌లోని ప్రముఖ స్టేషన్‌ను కలిగి ఉంది. భూగర్భంలో నమో భారత్ రైళ్లు నడపడం ఇదే తొలిసారి అని అధికారులు తెలిపారు.వేగవంతమైన పట్టణీకరణ ద్వారా ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కోవడంలో అర్బన్ మొబిలిటీ ప్రాముఖ్యత పెరుగుతోంది. ప్రస్తుతం, భారతదేశంలోని 23 నగరాల్లో 993 కిలోమీటర్ల మెట్రో రైలు పరుగులు పెడుతోంది. అదనంగా, మరో 28 నగరాల్లో మరో 997 కిలోమీటర్ల మెట్రో నెట్‌వర్క్ నిర్మాణంలో ఉంది. మెట్రో ప్రాజెక్టులతో పాటు, భారతదేశం ప్రాంతీయ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్స్ లో కూడా పెట్టుబడి పెడుతోంది. ఇది ప్రధాన నగరాలు, పట్టణ కేంద్రాలను కలుపుతూ ఏకీకృత పట్టణ చలనశీలత పర్యావరణ వ్యవస్థను రూపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రాంతీయ కనెక్టివిటీలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని భావిస్తోంది ఖీఖీమీ.పట్టణీకరణలో ఒక సంచలనాత్మక ఆవిష్కరణ 'వన్ నేషన్ వన్ కార్డ్' కార్యక్రమం. మార్చి 2019లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన నేషనల్ కామన్ మొబిలిటీ కార్డ్ (ఔఅఓఅ) ఒకే కార్డుతో మెట్రో, రైలు, బస్సు, ఇతర ప్రజా రవాణా వ్యవస్థల్లో అతుకులు లేని ప్రయాణాన్ని అనుమతిస్తుంది. ఈ చొరవ లక్షలాది మంది ప్రయాణికులకు ప్రజా రవాణాను సులభతరం చేయడం, ఏకీకృతం చేయాలనే ప్రభుత్వ దృక్పథానికి ఉదాహరణ.మెట్రో నెట్‌వర్క్, పట్టణ రవాణా వ్యవస్థలను విస్తరించడానికి భారతదేశం చేస్తున్న ప్రయత్నాలు స్థిరమైన, సమర్థవంతమైన పట్టణ చలనశీలతను ప్రోత్సహించడానికి ఒక పెద్ద దృష్టిలో భాగం. 2025 నాటికి, దాదాపు 2,000 కిలోమీటర్ల మెట్రో రైలు 51 నగరాల్లో పని చేయడం లేదా నిర్మాణంలో ఉండటంతో, భారతదేశం అర్బన్ మొబిలిటీ సొల్యూషన్స్‌లో గ్లోబల్ లీడర్‌గా స్థిరపడుతుంది. పట్టణ వాసులకు వేగవంతమైన రవాణాకు ఎంతగానో ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. భారతదేశం వేగంగా విస్తరిస్తున్న మెట్రో నెట్‌వర్క్, వినూత్న అర్బన్ మొబిలిటీ సొల్యూషన్‌లు నగరాల పనితీరును మారుస్తున్నాయి. సమర్థవంతమైన రవాణా వ్యవస్థను రూపొందించడంపై ప్రభుత్వం దృష్టి సారించడం పట్టణ నివాసితులకు ఉజ్వల భవిష్యత్తును హామీ ఇస్తుంది. ప్రయాణాన్ని వేగంగా, మరింత అందుబాటులోకి తీసుకువస్తుంది. ప్రపంచంలోని రెండవ అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్ పట్టణ చైతన్యాన్ని పునర్నిర్వచించే దిశగా భారతదేశం ప్రతిష్టాత్మక ప్రయాణం ప్రారంభం మాత్రమే.

## ఖబ్రస్థాన్ లోని సమస్యలను పరిష్కరించండి

### -మున్సిపల్ చైర్మన్, కమిషనర్ కు వినతి పత్రాలు అందజేసిన ఖబ్రస్థాన్ కమిటీ



**మంథని యదార్థవాది ప్రతినిధి, జనవరి 10:** మంథని పట్టణ పరిధిలోని ముస్లిం మైనారిటీ ఖబ్రస్థాన్ లోని పలు సమస్యలు తెలుపుతు, అట్టి అభివృద్ధికి నిధులు మంజూరు చేయుటకు సంబంధిత అధికారుల నుండి ఎస్టిమేషన్ కోరుతూ ఖబ్రస్థాన్ కమిటీ చైర్మన్ ఎండి.ఖాజా మొయినుద్దీన్, కార్యదర్శి సయ్యద్ జహంగీర్ శుక్రవారం మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి లకు వినతి పత్రం సమర్పించారు..వచ్చే ఫిబ్రవరి నెల మాసంలో షబ్ - ఏ - బరాత్ పండుగను పురస్కించుకుని మిలాద్ జాగరణ అనంతరం అర్థరాత్రి ప్రతీ ఒక్క ముస్లిం కుటుంబాల యొక్క పూర్వీకులను స్మరించుకుని తమ పెద్దల సమాధుల వద్దకు వెళ్లి పూలతో చాదర్ సమర్పించి ఫాతిహా, ప్రత్యేక దువా ప్రార్థనలు చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం అలాంటి పవిత్రమైన ఖబ్రస్థాన్ లో అనేక పిచ్చి మొక్కలు, చెట్లు పెరిగి నడవడానికి కూడా సరైన దారి లేక చాలా మంది మైనారిటీలు అనేక అవస్థలు పడుతున్నారు అని తెలిపారు.పిచ్చి మొక్కలు, చెట్లు పెరగడం వలన అనేక విష సర్పాలు, పురుగులు సైతం సంచరిస్తున్నాయన్నారు.అలాంటి పిచ్చి మొక్కలు పెరగడం వలన పూర్వీకుల యొక్క సమాధులు కనిపించకుండా పోతున్నాయని వాపోయారు.అదే విధంగా ఖబ్రస్థాన్ లోని చేతి పంపు కూడా పూర్తిగా పాడైపోయి ఉండటం వలన వజూ చేసుకోవడానికి నల్లాలతో కూడిన మంచినీటి సౌకర్యం లేకుండా పోయిందనిఅట్టి చేతి పంపు కు మోటరు ఏర్పాటు చేసి నల్లాల సౌకర్యం కల్పిస్తే వజూ చేసుకోవడానికి వీలు ఉంటదని తెలియజేసారు.ప్రతీ ముస్లిం కుటుంబం వారి వారి పూర్వీకుల యొక్క సమాధులను పవిత్ర స్థలంగా భావిస్తారు కాబట్టి అభివృద్ధి లో భాగంగా ప్రత్యేకమైన కార్యాచరణ రూపొందించి ఖబ్రస్థాన్ అభివృద్ధికి పాటుపడాలని విన్నవించుకున్నారు.ప్రస్తుతం ఖబ్రస్థాన్ లో ఉన్న మైనారిటీ అసౌకర్యాలను సౌకర్యవంతంగా చేసి ఆధునీకరణ పనులు చేపట్టాలని వారు మున్సిపల్ కమిషనర్, చైర్మన్ ను కోరారు.ఈ కార్యక్రమములో ఉపాధ్యక్షులు యండి ఎజాజ్ సభ్యులు ముజీబ్,సద్దాం,ఇమ్రాన్, షాజు, పర్వేజ్, సమీర్, ఆమెర్ తదితరులు పాల్గొన్నారు.

## మంథని బాలికల ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ తరగతులు

**మంథని యదార్థవాది ప్రతినిధి, జనవరి 10:** మంథని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యానభ్యసిస్తున్న ఆరవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులందరికీ కంప్యూటర్ బోధనను అందిస్తున్నట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత తెలియజేశారు. పాఠశాలలో ఉన్న ఐదు కంప్యూటర్ల ద్వారా నిర్ణీత సమయం ప్రకారం ప్రతి విద్యార్థికి కంప్యూటర్ విద్య అందేలా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నరన్నారు . కంప్యూటర్ లో ఎమ్మెస్ ఆఫీస్, పవర్ పాయింట్ ,ఎక్సెల్, వర్డ్ ఆర్ట్ మొదలగు ప్రాథమిక అంశాలను బోధిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ విద్య అందించడం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# సినిమా

## బీచ్‌లో ఛిల్ అయిన అలియాభట్



గ్లామరస్ రోల్స్‌తోపాటు నటనకు ఆస్కారమున్న పాత్రలు చేస్తూ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారే భామల్లో టాప్‌లో ఉంటుంది బాలీవుడ్ హీరోయిన్ అలియాభట్. గతేడాది జిగ్రా సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ భామ ప్రస్తుతం రెండు సినిమాలతో బిజీగా ఉంది. కాగా ప్రొఫెషనల్‌గా బిజీగా ఉండే ఈ బ్యూటీ షూటింగ్ పనుల నుంచి బ్రేక్ తీసుకుంది. ప్రస్తుతం వెకేషన్ టూర్‌ను ఎంజాయ్ చేస్తోంది. ఈ భామ ఇంతకీ ఎక్కడికెళ్లిందో తెలుసా..? ప్రపంచ ప్రఖ్యాత టూరిజం స్పాట్స్‌లో ఒకటైన థాయ్‌లాండ్. బికినీలో థాయ్‌లాండ్ దీవుల్లోని సముద్రంలో జలకాలాడింది. సాగరతీరంలో విహరిస్తూ ప్రకృతిని అందాలను ఆస్వాదించింది. బ్లాక్ గాగుల్స్ పెట్టుకొని స్టైలిష్‌గా బోటు రైడ్ చేసింది. ఉదయాన్నే జిమ్ సెషన్‌కు వెళ్లింది. ఆ తర్వాత తనకిష్టమైన పుస్తకం చదివింది. అలియాభట్ థాయ్‌లాండ్ వెకేషన్‌లో సూపర్ ఛిల్ అవుట్ మూడ్‌లో ఉన్న ఫొటోలు ఇప్పుడు నెట్టింటిని షేక్ చేస్తున్నాయి. అలియాభట్ ప్రస్తుతం అల్ఫా, లవ్ అండ్ వార్ సినిమాల్లో నటిస్తుండగా.. చిత్రీకరణ దశలో ఉన్నాయి.

## గేమ్ ఛేంజర్ బెనిఫిట్ షోలపై హైకోర్టు అసంతృప్తి




గేమ్ ఛేంజర్ టికెట్ రేట్లతో పాటు బెనిఫిట్ షోలకు సంబంధించి తెలంగాణ హైకోర్టు నేడు విచారణ జరిగింది. పుష్ప 2 ది రూల్ సినిమాకు సంబంధించి సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన మరవకముందే మరో సినిమాకు బెనిఫిట్ షోలు అనుమతినివ్వడంపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. బెనిఫిట్ షోలు రద్దని చెప్పి మళ్లీ ప్రభుత్వమే అనుమతి ఇవ్వడం ఏంటి అని ప్రశ్నించింది. ప్రేక్షకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని బెనిఫిట్ షోలకు అనుమతించొద్దని తెలిపింది. అంతేగాకుండా నిర్మాతలు భారీ బడ్జెట్‌తో సినిమాలు తీసి ప్రేక్షకుల నుంచి అన్యాయంగా వసులు చేయడం సరికాదని తెలిపింది. అలాగే అర్ధరాత్రి 1 గంటల తర్వాత సినిమా షోలకి పర్మిషన్ ఇవ్వడంపై పునఃసమీక్షించాలని కోరింది. ఈ మేరకు హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తను ఆదేశించింది. ఈ కేసుపై తదుపరి విచారణను జనవరి 24కి వాయిదా వేసింది.

## డిటెక్టివ్‌గా మమ్ముట్టి




మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం డొమినిక్ అండ్ ది లేడీస్ పర్సు. తమిళ అగ్ర దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మమ్ముట్టి సొంత ప్రొడక్షన్ ఈ సినిమాను నిర్మిస్తుంది. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం రిపబ్లిక్ డే కానుకగా జనవరి 23న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలోనే మూవీ నుంచి ట్రైలర్‌ను వదిలారు మేకర్స్. ఈ మూవీ ట్రైలర్ చూస్తుంటే.. మమ్ముట్టి ఇందులో డొమినిక్ అనే డిటెక్టివ్ పాత్రలో నటించబోతున్నాడు. ఆసుపత్రిలో దొరికిన లేడీస్ పర్సుకి సంబంధించి ఈ కథ ఉండబోతున్నట్లు తెలుస్తుంది. తప్పిపోయిన ఆ లేడీస్ పర్స్ ఎవరిది అని డొమినిక్ కనిపెట్టాడా.. ఇంతకీ ఆ పర్స్‌లో ఏముంది.. ఈ పర్స్‌కి మర్డర్స్‌కి సంబంధం ఏంటి అనేది తెలియాలంటే ఈ సినిమా వచ్చేవరకు వెయిట్ చేయాల్సిందే. డా.నీరజ్ రాజన్ ఈ సినిమాకు కథను అందిస్తుండగా.. గోకుల్ సురేష్ , సుస్మితా భట్ , విజి వెంకటేష్ , వినీత్ , విజయ్ బాబు తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలో నటించబోతున్నారు.

## బాలకృష్ణతో నటించడం అదృష్టం



ఇందులో నా పేరు కావేరి. అభినయానికి ఆస్కారమున్న డీ గ్లామరస్ రోల్. ఇప్పటివరకూ నేను చేసిన పాత్రలకు పూర్తి భిన్నమైన పాత్ర. ఛాలెంజ్‌గా తీసుకొని చేశాను. దర్శకుడు బాబీ ఈ పాత్రను అద్భుతంగా డిజైన్ చేశారు.' అని కథానాయిక ప్రగ్య జైస్వాల్ తెలిపారు. బాలకృష్ణ కథానాయకుడిగా బాబీ కొల్లి దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మించిన చిత్రం 'డాకు మహారాజ్'. ఈ సినిమాలో వన్ ఆఫ్‌ది హీరోయిన్‌గా నటించింది ప్రగ్యా జైస్వాల్. సంక్రాంతి కానుకగా ఈ నెల 12న చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో ప్రగ్యా విలేకరులతో ముచ్చటించింది. 'బాలకృష్ణగారితో వరుసగా సినిమా చేసే అవకాశం రావడం గౌరవంగా భావిస్తున్నా. 'అఖండ'తో నా కెరీర్ మలుపు తిరిగింది. ఇప్పుడు 'డాకు మహారాజ్' లాంటి గొప్ప సినిమాలో మళ్లీ ఆయనతో కలిసి నటించే భాగ్యం దొరికింది' అంటూ ఆనందం వెలిబుచ్చింది ప్రగ్య జైస్వాల్. దర్శకుడు బాబీ ఈ కథ చెప్పినప్పుడే పెద్ద హిట్ అవుతుందని నమ్మానని, నిర్మాత నాగవంశీ పాషన్‌తో సినిమా నిర్మించారని ప్రగ్య పేర్కొన్నారు. జనవరి 12 తన పుట్టినరోజు అని, అదేరోజు 'డాకు మహారాజ్' విడుదల అవుతుండటం సంతోషంగా ఉందని ప్రగ్యా జైస్వాల్ పేర్కొంది.

## బాలయ్యకు తగ్గని క్రేజ్



నందమూరి బాలకృష్ణ కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం డాకు మహారాజ్. బాబీ దర్శకత్వంలో ఎన్‌బీకే 109గా తెరకెక్కుతున్న ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. డాకు మహారాజ్ జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. విడుదలకు ఇంకా రెండు రోజులే ఉండటంతో టికెట్ బుకింగ్ అప్‌డేట్ వచ్చేసింది. డాకు మహారాజ్ టికెట్ బుకింగ్స్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక వ్యాప్తంగా థియేటర్లలో టికెట్ బుకింగ్స్ ఇవాళ మొదలయ్యాయి. పరిమిత షోలతో బుకింగ్స్ మొదలైన గంటలోనే లక్షా 56వేలకుపైగా టికెట్స్ సేల్ అయ్యాయి. బాలకృష్ణ సినిమాకు క్రేజ్ ఎలా ఉందో ఈ వార్త మరోసారి చెప్పేస్తుంది. ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్ బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నాడు. రోనిత్ రాయ్, శ్రద్ధా శ్రీనాథ్, ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.